# కేసులపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్

రైతు భరోసాపైనా రాజకీయ ధర్నాలు.. బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి



2


కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ శనివారం 18 జనవరి 2025


# నేడు స్వచ్ఛ ఆంధ్ర దివస్ ప్రారంభం

మైదుకూరులోనే చంద్రబాబు ఎన్టీఆర్ వర్ధంతి సభ నిర్వహణ

2


సంపుటి: 14, సంచిక: 289 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam





## నిషేధిత భూముల జాబితా నుండి...

# ఏడు లక్షల ఎకరాల తొలగింపు

అధ్యయనానికి కేబినేట్ సబ్ కమిటీ ఏర్పాటు

విశాఖ స్టీల్‌కు ఆర్థిక ప్యాకేజీ, కేంద్రానికి కృతజ్ఞతలు

ధాన్యం కొనుగోలు కోసం 700 కోట్లకు గ్యారెంటీ

62 నియోజక వర్గాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు

పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ఆమోదం

ఏపీ కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు

**అమరావతి జనవరి 17(నిఘా న్యూస్):** నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన భూములపై నిర్ణయం తీసుకునేందుకు మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటుకు ఎపి కేబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. వైకాపా హయాంలో దాదాపు ఏడు లక్షల ఎకరాల భూములు నిషేధిత జాబితా నుంచి తొలగించారు. దీనిపై అధ్యయనం చేసి ఆయా భూములను ఏం చేయాలన్న దానిపై మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. వచ్చే కేబినెట్ భేటీలోపు భూముల అవకతవకలపై నివేదిక ఇవ్వాలని ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని సత్యసాయి, అన్నమయ్య, ..మిగతా 2లో




# స్కిల్ వర్సిటీకి సింగపూర్ సహకారం

సీఎం రేవంత్ సమక్షంలో ఐటీఈ సంస్థతో ఒప్పందం

2



# ఢిల్లీ హొటళ్లకు బీజేపీ తాయిలాలు

సీనియర్ సిటిజన్లకు 60 ఏళ్లు దాటిన వారికి రూ.2500

70 దాటితే రూ.3 వేల పెన్షన్.. బీజేపీ ఢిల్లీ మేనిఫెస్టో విడుదల

**న్యూఢిల్లీ, జనవరి 17 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) శుక్ర వారం రిలీజ్ చేసింది. 'సంకల్ప్ పత్ర-1' పేరుతో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు. అధికార ఆప్‌ను దీటుగా ఎదుర్కొనేందుకు అన్నట్టుగా బీజేపీ మేనిఫెస్టో రూపొందించారు. ప్రధాన మహిళా ఓటర్లు, వృద్ధులు, యువతే లక్ష్యంగా మెనిఫెస్టో ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి నెలా మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని నడ్డా ప్రకటించారు. ఎల్పీజీ సిలిండర్లపై నిరుపేద మహిళలకు రూ.500 సబ్సిడీ ఇస్తామని వాగ్దానం చేశారు. దీపావళి, హోలీ పండుగల సమయంలో ఒక సిలిండర్‌ను ఉచితంగా అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ నగర వాసుల జీవన ..మిగతా 2లో

# ఏదీ అభివృద్ధి... ఉన్నది పీకింది

రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున సీఎం రేవంత్‌రెడ్డి 30 వేలు బాకీ పడ్డారు

## రైతు భరోసా కోసం బాకీ ఉన్నోన్ని అడిగినట్లు గల్లా పట్టుకుని అడగండి

రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు

కేసీఆర్ ఇచ్చిన డబ్బులతో ఒక్కసారే రైతు భరోసా పంపిణీ

తులం బంగారం సహా హామీలపై ప్రశ్నించండి

చేవెళ్లలో ఉప ఎన్నిక రావడం ఖాయం

దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో భయపడేటోడు ఎవడూ లేడు

షాబాద్ బీఆర్ఎస్ రైతు ధర్నా సభలో కేటీఆర్



**రంగారెడ్డి జనవరి 17(నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి, అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30 వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ..మిగతా 2లో



## పెట్టుబడులే లక్ష్యంగా నేడు

# దావోస్ పర్యటనకు చంద్రబాబు

సీఎంతో పాటు మంత్రి లోకేష్ ఇతర అధికారులు

**అమరావతి జనవరి 17(నిఘా న్యూస్):** రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా దావోస్‌లో జరిగే ప్రపంచదేశాల ఆర్థిక సదస్సులో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొనబోతున్నారు. ఐదు సెషన్లలో ప్రధానవక్తగా మాట్లాడేందుకు రాష్ట్రం తరఫున అవకాశం దక్కింది. వాటిలో సీఎం చంద్రబాబు మూడు సెషన్లు, మంత్రి లోకేశ్ రెండు సెషన్లలో మాట్లాడనున్నారు. అందుకు అనుగుణంగా వారి పేర్లతో 'వైట్‌పాస్'లు డబ్ల్యూఈఎఫ్ నుంచి అందాయి. ఆహ్వానితులకే సమావేశాల్లో పాల్గొనడానికి, మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శనివారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి ఐదురోజుల పాటు దావోస్‌లో జరిగే సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఈ వేదిక ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను కంపెనీల ..మిగతా 2లో

## విశాఖ ఉక్కుకు

# జీవం పోసిన కేంద్రం

పునరుద్ధరణకు రూ.11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ

మీడియా సమావేశంలో వెల్లడించిన కేంద్రమంత్రులు



**న్యూఢిల్లీ జనవరి 17(నిఘా న్యూస్):** విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్యాకేజీ ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ..మిగతా 2లో

# ఇమ్రాన్‌ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

అల్ ఖాదిర్ కేసులో ఆయన సతీమణికి ఏడేళ్ల జైలు శిక్ష

ఆగస్టు 23 నుండి జైలు జీవితం గడుపుతున్న ఇమ్రాన్ ఖాన్



2



# తెలంగాణలో కరిగి పోతున్న స్థిరాస్తులు

2

భూములు బీర్లు అమ్మి ప్రభుత్వాన్ని నడపడం దారుణం

కేంద్ర విధానాలతో స్థిరంగా ఆర్థిక రంగం

కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

# బస్సు ఢీ కొని తొమ్మిది మంది మృతి

2

## కేసులపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కేటీఆర్

హైదరాబాద్ జనవరి17(నిఘా న్యూస్): ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బీఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బీఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడుతోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు కేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు.శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతులకు ప్రోత్సాహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేలు నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. రేషన్ కార్డుల ప్రక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మరచి పోయిందన్నారు.రుణమాఫీ కోసం కేంద్రం 10 వేల కోట్లు సాయం చేసి ఉంటే ప్రభుత్వానికి ఉపయోగపడేదని జీవన్‌రెడ్డి తెలిపారు.

## ఇమ్రాన్‌ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

లాహోర్ జనవరి 17(నిఘా న్యూస్): పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన సతీమణి బుష్రా బీబీ దోషులుగా తేలారు. ఆయనకు 14 ఏళ్ల జైలు శిక్ష పడగా ఆమెకు ఏడేళ్ల జైలు శిక్షను విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. అడియాలా జైలులో కట్టుదిట్టమైన భద్రత నడుమ న్యాయమూర్తి తుదితీర్పు చదివి వినిపించారు. ఇమ్రాన్, బుష్రాకు 10 లక్షలు, ఐదు లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించారు. ఇమ్రాన్ దంపతులతో పాటు మరో ఆరుగురిపైనా నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో 2023లో ఈ కేసు నమోదు చేసింది. లండన్‌లో ఉంటున్న పాక్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుస్సేన్ నుంచి వసూలుచేసిన 19 కోట్ల పౌండ్లను బ్రిటన్ పాక్‌కు పంపగా, ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్‌మాల్ చేశారని ఆరోపణ. దీన్ని అల్‌ఖాదిర్ ట్రస్టు కేసుగా వ్యవహరిస్తున్నారు. ఇమ్రాన్ ప్రధానిగా ఉన్నప్పుడు బ్రిటన్ నుంచి అందిన ఆ 19 కోట్ల పౌండ్లను జాతీయ ఖజానాలో జమ చేయకుండా, సుప్రీంకోర్టు గతంలో రియాజ్‌హుస్సేన్‌కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదులో నుంచి కట్టడానికి అనుమతించారని అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతుల ట్రస్టు నెలకొల్పదలచిన అల్‌ఖాదిర్ విశ్వవిద్యాలయానికి హుస్సేన్ 57 ఎకరాలను బహుమానంగా ఇచ్చినట్టు చెబుతున్నారు. ఆగస్టు 2023 నుంచి ఇమ్రాన్ ఖాన్ జైలు జీవితం గడుపుతున్నారు. ఆయనపై సుమారు 200కు పైగా కేసులు నమోదయ్యాయి. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని, తనను అధికారానికి దూరంగా ఉంచేందుకు చేస్తోన్న కుట్ర అని మాజీ ప్రధాని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటీవల తనపై ఉన్న జైలు శిక్ష సస్పెండ్ కావడంతో బుష్రాబీబీ ప్రస్తుతం బయటే ఉన్నారు. అయితే తాజా తీర్పు సందర్భంగా ఆమె కోర్టుకు వచ్చినట్లు తెలుస్తోంది.

## విశాఖ ఉక్కుకు జీవం పోసిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి...


ఏపీ ప్రజల తరఫున ధన్యావాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారానికి అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు నినాదాన్ని కేంద్రం కాపాడిరదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి ఉత్పాదనతో లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఇకపోతే ప్రైవేటీకరన అంటూ సాగిన ప్రచారానికి తెరపడిరది. విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ‘ఇది భారీ రివైవల్ ప్యాకేజీ. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు,పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి ఆగస్టు నాటికి 3 బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి వస్తాయి. ముడి సరకు సరఫరా కోసం ఎన్‌ఎండీసీతో చర్చిస్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ప్లాంట్‌ది కీలక పాత్ర. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు‘ అని అశ్వినీవైష్ణవ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. దిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో సమావేశమై కర్మాగారం పునరుజ్జీవంపై చర్చలు జరుపుతూ ఉన్నారు. ఇటీవల ప్రధానిని మరోమారు కలిసి విశాఖ ఉక్కుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనిపై విభిన్న కోణాల్లో చర్చించిన అనంతరం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం 2023–24లో రూ.4,848.86 కోట్లు, 2022–23లో రూ.2,858.74 కోట్ల నష్టాన్ని మూటగట్టుకొంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో స్టీల్ ప్లాంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ప్లాంట్‌ను సందర్శించారు. ప్లాంట్ నిలదొక్కుకోవడానికి రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నేతలు ఆయనకు విన్నవించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరకుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడతల్లో సాయం చేసింది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరకు లేకపోవడం, కోర్టు ఎటాచ్‌మెంట్లు, ఇన్‌సాల్వెన్సీ ప్రొసీడిరగ్స్‌తో విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. వీటిని తీర్చడంతోపాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే పార్లమెంటు స్థాయీ సంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది.

# నిషేధిత భూముల జాబితా నుండి ఏడు లక్షల ఎకరాల తొలగింపు

మొదటి పేజీ తరువాయి...

తిరుపతి జిల్లాల్లో నిషేధిత జాబితా నుంచి భారీగా భూములు తొలగించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అలాగే కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ధాన్యం కొనుగోలు కోసం 700 కోట్ల రూపాయల రుణం తీసుకునేందుకు ఏపీ మార్క్‌ఫెడ్‌కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనపై అనుమతి ఇచ్చింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగవ్యవస్థపై చర్చించనుంది. ఇక, 62 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు సంబంధించి నిర్ణయం తీసుకుంది. మరోవైపు, ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నాగావళి నదిపై గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ పై కుడి, ఎడమ వైపు మిని హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కడప జిల్లా సీకే దిన్నె మండలంలో ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్ ఇన్ఫ్రా కార్పొరేషన్ కు కేటాయించిన 2,595 ఎకరాల బదిలీకి స్టాంపు డ్యూటీ మినహాయింపు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ప్రభుత్వ పథకాల అమలు, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణ పనులు, పేదలకు భూమి పంపిణీ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. తల్లికి వందనం పథకం అమలు విషయంపై చర్చించారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి తల్లికి వందనం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం డబ్బులు వేసిన వెంటనే, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నదాత సుఖీభవ వేయాలని నిర్ణయించారు. ఇక పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను వెంటనే ప్రారంభించాలని నిర్ణయించారు. రాధాజాని అమరావతి పనులు వెంటనే ప్రారంభమవుతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేబినెట్ భేటీలో చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం పేదలకు ఇచ్చేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ సమావేశాలకు ముందు కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇళ్ల స్థలాలకు పట్టణాల్లో స్థలం లేకపోతే ఇల్లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇన్‌చార్జి మంత్రులు జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసి స్థలాలు సేకరణపై నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అమరావతి, పోలవరం, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇవ్వడంపై కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు నిధులు ఇచ్చినా భవిష్యత్‌లో స్టీల్ ప్లాంట్ కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కేబినెట్ భావించింది. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే సెంటీమెంట్ ఉందని, అందుకు అనుగుణంగా ప్లాంట్‌ను నడపాలని కేబినెట్ భావించింది. ఫ్రీ హోల్డ్‌లో ఉన్న 15 లక్షల 35 వేల ఎకరాల్లో 25 వేల ఎకరాలు రిజిస్ట్రేషన్ అయిందని మంత్రి మనోహర్ చెప్పారు. శనివారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారని, ఆయనతో డిన్నర్ మీట్‌లో మూడు పార్టీల నేతలు కలుస్తారని సీఎం చెప్పారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ నిర్మాణం, రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభమవుతాయని సీఎం వెల్లడించారు.

# స్కిల్ వర్సిటీకి సింగపూర్ సహకారం



హైదరాబాద్ జనవరి 17(నిఘా న్యూస్): నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. ’స్కిల్స్ ఫర్ ఫ్యూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్’ అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యుంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటీఈ పాఠ్యాంశాలను మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. ముఖ్యమంత్రి తొలిరోజు పర్యటనలోనే ఈ కీలక ఒప్పందం జరిగింది. ముఖ్యమంత్రి సింగపూర్ పర్యటనకు విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా సింగపూర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్‌ను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, అధునాతన సదుపాయాలను పరిశీలించారు. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాదులోని ఫోర్త్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవెలప్మెంట్) శిక్షణలో భాగస్వామ్యం కోసం పరస్పర సహకారం అందించాలని కోరారు. దీనిపై ఐటీఈ ప్రతినిధి బృందం సానుకూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్‌ను సందర్శించనుంది. కాగా ఉదయం సింగపూర్ విదేశాంగ మంత్రి వీవీఎన్ బాలకృష్ణతో రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. గ్రీన్ ఎనర్జీ, మూసీ పునరుజ్జీవనం, పర్యాటకం, విద్య, ఐటీ, నైపుణ్య నిర్మాణంపై వారు చర్చించారు. సీఎంతో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ భేటీలో పాల్గొన్నారు.

# తెలంగాణలో కరిగి పోతున్న స్థిరాస్తులు

న్యూఢిల్లీ జనవరి 17 (నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను నార్త్ బ్లాక్ కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ శుక్రవారం కలిశారు. ప్రభుత్వ ఆర్థిక మంత్రిగా ఆమె తీసుకుంటున్న అనేక నిర్ణయాల వల్ల దేశంలో పారిశ్రామిక అభివృద్ధి ,పట్టణాభివృద్ధి, గ్రామీణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల రంగంలో రైల్వేలు జాతీయ రహదారులు గణనీయంగా రాణించాయని వారు కొనియాడారు. రైల్వేల కోసం గతంలో ఏర్పరిచిన ప్రత్యేక బడ్జెట్ ని తీసివేసి ప్రధాన బడ్జెట్ తో అనుసంధానం చేసిన తర్వాతనే దేశంలో రైల్వేలు గణనీయంగా అభివృద్ధి చెందాయని ప్రభాకర్ పేర్కొన్నారు. చిన్న మొత్తాల పొదుపు పథకాలు, మహిళా స్వయం సహాయక సముదాయాల కృషితో ఆర్థిక రంగం స్థిరంగా ఉందని వారు పేర్కొన్నారు. భారత్ ఐదు ట్రిలియన్ల ఎకనామికి చేరుకుంటుందని ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయడాన్ని హర్షించారు . తెలంగాణ ఆర్థిక పరిస్థితి గురించి వివరిస్తూ భూములమ్ము కోవటం, బీర్లు అమ్ముకోవడంతో కాలం వెళ్లబుచ్చు తున్నారని అదే ప్రభుత్వానికి ఆదాయంగా భావించారని, రోజురోజుకి స్థిర ఆస్తులు కరిగి పోతున్నాయని వారు వాపోయారు .

# ఏదీ అభివృద్ధి... ఉన్నది పీకింది

మొదటి పేజీ తరువాయి...

ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం‘ అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7,600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా, పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వానాకాలం పంటకు ఎగ్గొట్టిన రైతు బంధును కూడా రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓటేయమని అడిగితే.. ముందు బాకీ తీర్చాకే ఓటు వేస్తామని గట్టిగా చెప్పాలని రైతులకు చెప్పారు. రైతులకు ఎకరానికి రూ.17500 బాకీ ఉంటే.. మహిళలకు సంవత్సరానికి రూ.30 వేల మేర రేవంత్ రెడ్డి బాకీ ఉన్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి పచ్చి మోసగాడు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. 37 రోజులు కాదు దమ్ముంటే 370 రోజులు జైల్లో పెట్టుకో భయపడేటోడు ఎవడూ లేదు అని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ తేల్చిచెప్పారు. కానీ ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకో, నిలబెట్టుకోకపోతే వెంటాడుతాం. అడుగూతనే ఉంటాం. పేదల తరపున కొట్లాడుతూనే ఉంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. సర్పంచ్, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెసోళ్లు వస్తారు. చేయి గుర్తుకు ఓటేయండి అని అడుగుతారు. మీ సీఎం రైతు భరోసా కింద ఎకరానికి 17,500 చొప్పున బాకీ ఉన్నాడు. ఆ డబ్బులు చెల్లిస్తే ఓట్లు వేస్తామని చెప్పండి. బాకీ ఉన్నోన్ని అడిగినట్టు గల్లా పట్టుకుని అడగాలి. అభయ హస్తం భస్మాసుర హస్తం అయిపోందని నిలదీయాలని ఆడబిడ్డలకు, రైతులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని మహిళలకు చిలుకకు చెప్పినట్టు చెప్పిండు కేసీఆర్. కాంగ్రెసోళ్లను నమ్మకండి అని చెప్పిండు. నెలకు 2500 పడ్డాయా. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు అయ్యాయా. సర్పంచ్ ఎన్నికలప్పుడు వేస్తడు. మళ్లీ నాలుగేండ్ల వరకు కనిపించడు. కాబట్టి రైతుబీమా, రైతు రుణమాఫీ, రైతు భరోసా ఎక్కడ అని నిలదీయండని రైతులకు, ఆడబిడ్డలకు కేటీఆర్ సూచించారు.ఈ ఏడాది కాలంలో నాలుగైదు లక్షల లగ్గాలు అయ్యాయి. రేవంత్ రెడ్డికి తులం బంగారం దొరకతలేదా, బంగారం షాపుడో నిన్ను నమ్మడం లేదా. పెళ్ళైన ఆడబిడ్డలకు 80 వేల చొప్పున బాకీ ఉన్నాడు. సిలిండర్ ఫ్రీగా వస్తలేదు. కరెంట్ 200 యూనిట్ల ఫ్రీగా ఇవ్వడం లేదు. పచ్చి మోసగాడు. పచ్చి అబద్ధాల కోరు సీఎం రేవంత్.. 420 కేసు పెట్టాలంటే రేవంత్ రెడ్డి మీద చీటింగ్ కేసు పెట్టాలి. మనం కేసులు పెట్టినా, పోలీసులు దరఖాస్తు తీసుకోవడం లేదు. రేవంత్ రెడ్డి భయం పట్టుకుంది వాళ్లకు. అందుకే ఓట్లప్పుడే రేవంత్ రెడ్డికి చురుకు పెట్టాలని కేటీఆర్ చెప్పారు. చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలోనే ఉప ఎన్నిక రాబోతుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు, ఆడబిడ్డలు ఎండగట్టాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడున్న ఎమ్మెల్యే గెలిచిండు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సంకలో జొచ్చిండు. అభివృద్ధి కోసం పోయాను అని అంటుండు. ఈ ఏడాదిలో ఏం అభివృద్ధి జరిగింది. రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలైందా. ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీ ఇచ్చావా. ఏం అభివృద్ధి అయింది. ఉన్నది పీకింది. ఎన్నికలు వచ్చినప్పుడు చేవేళ్లలోనే కాదు, పార్టీ మారిన ఎమ్మెల్యేల 10 నియోజకవర్గాల్లో బుద్ధి చెబుదాం. రైతు భరోసా వేయనందుకు, వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టినందుకు, రుణమాఫీ మోసం చేసిందుకు, ఆడబిడ్డలకు రూ. 2500 ఇవ్వనందుకు, మా భూమి మాకే ఉండాలన్న పాపానికి 40 మంది రైతులను జైల్లో పెట్టి హింసించినందుకు, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదాం. చివరకు వృద్ధులను కూడా మోసం చేసిండు. ఆసరా పెన్షన్లు 4 వేలు ఇవ్వడం లేదు అని కేటీఆర్ ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి నోటికి హద్దు లేదు. మందికి పుట్టిన బిడ్డలను మా బిడ్డలు అని చెప్పుకుంటుండు. కేసీఆర్ ఇచ్చిన 44 వేల ఉద్యోగాలను నేను ఇచ్చిన అని చెప్పుకుంటూ మోసం చేస్తున్నాడు. ఇవాళ షాబాద్‌లో జరిగిన ధర్నా మొట్టమొదటి మిగతా చోట్ల కూడా ధర్నా చేస్తాం. 70 లక్షల మంది రైతుల పక్షాన, 22 లక్షల మంది కౌలు రైతుల పక్షాన, భూమి లేని నిరుపేదల పక్షాన అడుగుతున్నాం.. ఇచ్చిన మాట నిలబెట్టుకో అందరికీ రైతుభరోసా జమ చేయ్, లేదంటే రేపు పంచాయతీ ఎన్నికల్లో నీ వీపు చింతపండు చేస్తారు మా ఆడబిడ్డులు, రైతులు. ఇది ఆరంభం మాత్రమే, రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడతూనే ఉంటాం. ఎన్ని కేసులు పెట్టినా జైళ్లకు పంపించినా రైతుల పక్షాన పోరాడుతూనే ఉంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు.ఎమ్మెల్యేలు సబితా రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, భారాస నేతలు శ్రీనివాస్‌గౌడ్, పట్నం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వచ్ఛ ఆంధ్ర దివస్ ప్రారంభం

అమరావతి జనవరి 17(నిఘా న్యూస్): మైదుకూరులో ఏపీ సిఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. శనివారం కడప జిల్లా పర్యటనలో భాగంగా మైదుకూరులో శనివారం ’స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్’ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో ఆయన మాట్లాడనున్నారు. ఇక ఎన్టీఆర్ వర్ధంతిని మైదుకూరులోనే సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. విజయవాడ ఎయిర్ పోర్టు నుంచి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు కడప విమానాశ్రయం నుంచి మైదుకూరులో ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం కెఎస్సీ కళ్యాణ మండపానికి చేరుకుని ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. కేఎస్సీ కళ్యాణ మండపం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వినాయక నగర్‌లోని మున్సిపల్ కార్మికుని ఇంటిని సందర్శించి చెత్త సేకరణ గురించి వివరిస్తారు. మధ్యాహ్నం అక్కడ నుంచి బయలుదేరి నేషనల్ గ్రీన్ కాప్స్‌తో కలిసి నడుస్తూ రాయల కూడలి ద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభిస్తారు.

## ఢిల్లీ హోటళ్లకు బీజేపీ తాయిలాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రమాణాలు మెరుగుపరచేందుకు కొత్తగా చర్యలు తీసుకుంటూ అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం. బడుగు వర్గాలతో సహా సమాజంలోని అన్నివర్గాలను సంక్షేమానికి పార్టీ కృషి చేస్తుంది. 2014లో తాము 500 వాగ్దానాలు చేశాం. 499 వాగ్దానాలను అమలు చేశాం. 2019లో 235 వాగ్దానాల్లో 225 నెరవేర్చాం. మిగిలినవి కూడా వివిధ దశల్లో అమలుకు సిద్ధమవుతున్నాం’ అని వెల్లడించారు.

### బీజేపీ మేనిఫెస్టో వాగ్ధానాలు

‘మహిళా సమృద్ధి యోజన’ ద్వారా దిల్లీ మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఆర్థిక సాయం. ‘ఆయుష్మాన్ భారత్’ అమలు. అదనంగా రూ.5 లక్షల హెల్త్ కవర్. ఆప్ హయాంలో అమలైన సంక్షేమ పథకాల్లో జరిగిన అవినీతిపై దర్యాప్తు. పేద వర్గాలకు చెందిన మహిళలకు రూ.500కే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ పంపిణీ. హోలీ, దీపావళి పండుగల సందర్భంగా ఒక్కో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ. 60 నుంచి 70 ఏళ్లలోపు సీనియర్ సిటిజన్లకు ప్రతినెలా రూ.2,500 పింఛను. 70 ఏళ్లకుపైబడిన వృద్ధులకు రూ.3వేల పింఛను. ‘ఝుగ్గి–ఝోప్డీ’ బస్తీలు, మురికివాడల్లో అటల్ క్యాంటీన్ల ఏర్పాటు. పేదలకు రూ.5కే పోషకాహారం.

### మోదీ సమాధానం చెప్పాలి.. మేనిఫెస్టోపై కేజ్రీవాల్

బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. బీజేపీ ఓటర్లను తనవైపు తిప్పుకునేందుకు స్వీట్లు (ఉచిత హామీలు) ఉచితంగా పంచిపెడుతోందని విమర్శించారు. ఈ స్వీట్లకు బీజేపీ నేతలు ప్రధాని మోడీ దగ్గర పర్మిషన్ తీసుకున్నారా అని ప్రశ్నించారు. ‘ఉచితాలు దేశానికి మంచిది కాదని ప్రధాని మోడీ వందసార్లకు పైగా చెప్పారు. దీనిపై మోడీ వివరణ ఇవ్వాలి. ఈ విషయంలో తనది తప్పని, నాది ఒప్పని ఒప్పుకోవాలని’ సవాల్ విసిరారు.

## పెట్టుబడులే లక్ష్యంగా నేడు దావోస్ పర్యటనకు చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి...

ప్రతినిధులకు సీఎం వివరించనున్నారు. క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటు ఐటీ, పలు కీలకరంగాల్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించేందుకు దావోస్‌ను వేదికగా చేసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన భారీ ప్రాజెక్టుల గురించి వివరించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా రాష్ట్రానికి గరిష్ఠ పెట్టుబడుల ప్రయోజనాన్ని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రపంచ దేశాలకు వివరించేలా ప్రత్యేకంగా రాష్ట్ర పెవిలియన్‌ను ఏర్పాటుచేశారు. అందులో ఒకేసారి నాలుగు రౌండ్‌టేబుల్ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. వివిధ కార్యక్రమాల్లో సీఎం బిజీగా గడిపితే, వీలైనన్ని రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహించే బాధ్యతలను అధికారులు, ఇతర ప్రతినిధులకు అప్పగించారు. ద్వైపాక్షిక సమావేశాల్లో 18 దేశాలకు చెందిన కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సీఐఐ నిర్వహించే బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో సీఎం, మంత్రులు, అధికారులు పాల్గొంటారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వివిధ దిగ్గజ కంపెనీల సీఈవోలతో సమావేశం ఏర్పాటుచేస్తోంది. రాష్ట్రం ఏర్పాటుచేసే పెవిలియన్‌ను సందర్శించాలని సదస్సుకు హాజరయ్యే వివిధ దేశాల ప్రభుత్వాలకు రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాసింది. దావోస్ వెళ్లే బృందంలో సీఎంతో పాటు మరో ఎనిమిది మందికి అవకాశం లభించింది. ప్రభుత్వ అధికారులు, మంత్రులు మాత్రమే బృందంలో సభ్యులుగా ఉండాలని కేంద్రం నుంచి ఆదేశాలు అందాయి. ఈ ప్రకారం మంత్రులు లోకేశ్, టీజీ భరత్, సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, పియూష్‌కుమార్, యువరాజ్, సీఎం ముఖ్య భద్రత అధికారి శ్రీకాంత్, ఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ వికాస్ మర్మత్ ఈ బృందంలో ఉండేందుకు కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. అధికారులు, మంత్రులకు సహాయకులుగా మరో 15మంది దావోస్ వెళ్లనున్నారు.రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన పారిశ్రామిక పాలసీలో ప్రత్యేకతలు వంటి అంశాలను వివరించడం ద్వారా పెట్టుబడిదారుల దృష్టి ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.

## బస్సు ఢీ కొని తొమ్మిది మంది మృతి



పూణే జనవరి 17 (నిఘా న్యూస్): పూణే–నాసిక్ హైవేపై మినీ వ్యాన్, బస్సు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. శుక్రవారం నారాయణగావ్‌లో ఈ ప్రమాదం జరిగింది. జున్నార్ గ్రామాల నుండి ప్రజలను తీసుకెళ్తున్న వ్యాన్ ప్రమాదానికి గురైంది. ట్రక్కు వెనుక భాగాన్ని ఢీకొట్టిన మినీ వ్యాన్ నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ పూర్తిగా ధ్వంసమైంది. వ్యాన్ ప్రయాణికులతో నారాయణగావ్‌కు వెళుతోంది. బ్రేక్‌డౌన్ కారణంగా బస్సును హైవే పక్కన నిలిపివేశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో ప్రయాణికులు లేరు.



మున్నూరు కాపు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదినం సందర్భంగా శుక్రవారం ఉప్పల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు పటేల్, నరేష్, ధనంజయ్ సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

*-ఉప్పల్, జనవరి 17 (నిఘా న్యూస్):*

## పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన కురుమ సంఘం నేతలు



**ఉప్పల్, జనవరి 17 (నిఘా న్యూస్):** మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు ఉప్పల్ కాంగ్రెస్ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తలపాగ చుట్టి ఘనంగా సత్కరించి కురుమల సంప్రదాయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. పరిష్కరించేందుకు శాయశక్తులకు చేస్తానని కురుమ సంఘం నాయకులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు బెల్లం గట్టయ్య బెల్లం బక్కయ్య పర్వతాలు చిగుర్ల శ్రీనివాస్ బర్మ చంద్రశేఖర్ వీరేష్ వీరాస్వామి శ్రీశైలం నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రోహిత్ వేముల తొమ్మిదవ వర్ధంతి

### నీలి నివాళులు అర్పించిన డిబిఎఫ్



**హనుమకొండ, జనవరి 17 (నిఘా న్యూస్):** భారతీయ మూలవాసుల ఆత్మగౌరవ ధిక్కార పతాక రోహిత్ వేముల అని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కొనియాడారు. శుక్రవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన డిబిఎఫ్ కార్యకర్తల సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ మనువాధుల కుట్రలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో చదువుతున్న దళిత నీలి సైనికుడు రోహిత్ వేముల బలై నేటికి తొమ్మిది సంవత్సరాల కావస్తున్న సందర్భంగా 9వ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజును దేశ వ్యాప్తంగా మనువాద ఆధిపత్య భావజాలానికి వ్యతిరేక ప్రతిజ్ఞ దినంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మహనీయుల ఆలోచన విధానంతో రోహిత్ వేముల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా కార్యదర్శి మేకల అనిత, డిబిఎఫ్ జిల్లా నాయకులు పోలేపాక మల్లేశం,రవి,సీనియర్ దళిత నాయకులు మాదాసి అబ్రహాం,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన బ్యానర్లను ఎత్తుకెళ్తున్నారు

### ఆరు నెలలుగా ఇదే తంతు కొనసాగుతుంది

### పోలీసులకు ఫిర్యాదు చేసిన జనసేన నేతలు



**శ్రీకాళహస్తి, జనవరి 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలో గత ఆరు నెలలుగా నియోజకవర్గంలో ఎక్కడ జనసేన పార్టీ బ్యానర్లు వేసిన ఎవరో కొంతమంది ఉద్దేశపూర్వకంగానే కావాలనే జనసేన పార్టీ బ్యానర్లని జనసేన ఫ్రేమ్ లతో పాటు ఎత్తుకొని వెళ్ళిపోతున్నారు. ఇప్పటికి చాలాసార్లు ఈ విషయంపై అనేకసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం కానరావడం లేదని వారు వాపోయారు. కానీ వ్యక్తులను నిర్ధారించలేక పోయారు, ఇప్పుడు 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ జనసేన పార్టీ తరపున బ్యానర్లు వేస్తే అవి ఎత్తుకొని వెళ్ళిపోయారు. టౌన్ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి మీడియాతో మాట్లాడుతూ విఎంసి థియేటర్లో గేమ్ చేంజ్ సినిమాలో బ్యానర్లను చించివేశారని టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పుడు జరగని ఎడల ఖచ్చితంగా జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన తొట్టంబేడు అధ్యక్షులు పేట చంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు రవికుమార్ రెడ్డి సురేష్ పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని 31 వ డివిజన్ బాలాజీ నగర్ లో జరుగుతున్న రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాల వేరిఫికేషన్ ప్రక్రియను మేయర్ చిగిరింత పారిజాత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు కొండ శ్రవణ్ కుమార్ యాదవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

*-బాలాపూర్ జనవరి 17 (నిఘా న్యూస్):*

# ఎన్టీఆర్ నగర్ లో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్

### బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, జనవరి 17 (నిఘా న్యూస్):** మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్ లో మున్సిపల్ అధికారులతో కలిసి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత విశాలమైన స్థలం ఉందని, ఈ స్థలం అభివృద్ధి దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ బృందం సందర్శించిందని గుర్తు చేశారు. మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్, ఎస్ఈ లకు అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ నుండి డీఈ రవీందర్, డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏఈ లింగారావు, ఏఈ. భారత్, వర్క్ ఇనస్పెక్టర్ చారి, స్థానిక నాయకులు కటార్ల భాస్కర్ నరసింహ గౌడ్ భానురి రాకేష్, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి రామకృష్ణ, వాసు చారి, రంగు ప్రసాద్, రాజు శ్రీనివాస్, శ్యామ్, విజయ్, అంజి, నిసార్ అహ్మద్ గోరి సంజయ్, కృష్ణ ప్రవీణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన అధికారి ఐజయ్య



**ఉప్పల్, జనవరి 17 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎన్ఎస్ఎస్, ఎన్.వై.కె.ఎస్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో వాలంటీర్లకుల, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యువజనాధికారి ఐజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ సంస్థ ఎఎస్ఐ పి.సోమనాథ్ పిపిటిలు, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిందర్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి.లక్ష్మిమాధవి తదితరులు ప్రసంగించారు. శిక్షణ పొందిన వాలంటీర్లను వివిధ జంక్షన్ లలో ట్రాఫిక్ విధులలో వాడుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ విధులలో సేవలు అందిస్తామని, అవగాహన కల్పిస్తామని హామీ ఇస్తూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ తదితర అధ్యాపకులు, సెయింట్ పాయిస్ డిగ్రీ కళాశాల, శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాల, ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు




### ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువజన అధికారి ఐజయ్య

**ఉప్పల్, జనవరి 17 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ ఎన్ఎస్ఎస్, ఎన్ వై కె ఎస్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో వాలంటీర్లకుల, విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యువజనాధికారి ఐజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాచకొండ ట్రాఫిక్ ట్రైనింగ్ సంస్థ ఎఎస్ఐ పి.సోమనాథ్ పిపిటిలు, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, ఉప్పల్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.రవిందర్ రెడ్డి, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ జి.లక్ష్మిమాధవి తదితరులు ప్రసంగించారు. శిక్షణ పొందిన వాలంటీర్లను వివిధ జంక్షన్ లలో ట్రాఫిక్ విధులలో వాడుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ విధులలో సేవలు అందిస్తామని, అవగాహన కల్పిస్తామని హామీ ఇస్తూ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ తదితర అధ్యాపకులు, సెయింట్ పాయిస్ డిగ్రీ కళాశాల, శ్రేయస్ ఇంజనీరింగ్ కళాశాల, ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై అవగాహన సదస్సు




**శ్రీకాళహస్తి, జనవరి 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి పరిధిలోని మండల కేంద్రాలలో బ్యానర్లను ప్రదర్శించడం జరిగింది. మోటార్ వాహన తనిఖీ అధికారి వారి కార్యాలయం, శ్రీకాళహస్తిలో రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పరిధిలో గల ఆరు మండలాల్లో గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు 158 ప్రమాదాలు జరిగాయని ఇందులో 75 మంది చనిపోవడం, 179 మంది గాయపడడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదాల్లో 40 శాతం ప్రమాదాలు కేవలం ద్విచక్ర వాహనదారులు గురవుతూ ఉన్నారని తెలిపారు. ఈ ప్రమాదాలు హెల్మెట్ లేకుండా నడపడం వల్ల, అతివేగంగా,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, సెల్ ఫోన్ వాడుతూ వాహనాన్ని నడపడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు. కావున వాహనదారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలియజేశారు. అతివేగంగా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం చేయరాదని, అందరూ రహదారి నియమ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలని కోరారు.

## ఓపెన్ జిమ్ లో పాడైపోయిన వ్యాయామ పరికరాలు

### మరమ్మతులు చేయాలంటూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్నా



**ఉప్పల్, జనవరి 17 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ శిల్పారామం వద్దగల ఓపెన్ జిమ్ లో వ్యాయామ పరికరాలను బాగు చేయాలంటూ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ నాయకులు భీష్మాచారి లు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటకు ఏర్పాటు చేసిన ఓపన్ జిమ్ లు మంచివే అయినప్పటికీ వాటిపై పర్యవేక్షణ లేకపోవడం వల్ల అక్కడికి వచ్చే ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. శిల్పారామం వద్దగల ఓపెన్ జిమ్ చాలా పరికరాలు బేరింగ్ పోయి పనిచేయడం లేదు, చిన్న చెరువు నందుగల ఓపెన్ జిమ్ లో కొన్ని పరికరాలు పనిచేయడం లేదని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్నాయి కాబట్టి అధికారులు ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని ఓపెన్ జిమ్ పరికరాలు బాగుచేసి నిత్యం వాటిపై పర్యవేక్షణ ఉండేలా టెక్నికల్ ఉద్యోగిని నియమించాలంటూ వారు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమం లో సిహెచ్ మల్లేష్, షకీల్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా మునిగేపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ పటేల్ కాంగ్రెస్ మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డికి కుడి భుజం అయినటువంటి మహమ్మద్ పటేల్ కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని పలువురు నేతలు ఆయన సేవలను కొనియాడారు.

*-నిజాంపేట్, జనవరి 17 (నిఘా న్యూస్):*

## సాగు యోగ్యమైన భూములను గుర్తించండి

### తహసిల్దార్ నాగజ్యోతి



**నిజాంపేట్, జనవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవసాయ సాగు భూములకు క్షేత్రస్థాయిలో పరిశీలించి వ్యవసాయ యోగ్యమైన భూమియేనా కాదా, ఖచ్చితంగా గుర్తించి వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయాలని తహసిల్దార్ నాగజ్యోతి అధికారులను ఆదేశించారు. గ్రామాల వారిగా సర్వే నంబర్లు వ్యవసాయేతర భూములు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి కొండలు రాళ్లు భూములు, ఇండ్లను గుర్తించాలని ఆదేశించారు. అదేవిధంగా జిపిఆర్ మ్యాప్ ద్వారా వ్యవసాయేతర భూమియేనా కాదా ఖచ్చితంగా గుర్తించాలని తెలిపారు. సమగ్ర నివేదికను డేటా ఎంట్రీకి ఇవ్వాలని క్షేత్రస్థాయిలో పరిశీలన జరగాల్సిందే అని స్పష్టం చేశారు. లేని యెడల సర్వేయర్లు ద్వార సమాచారం సేకరించాలని లేఅవుట్లు నాలాగా మార్చిన భూములు గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఈఓ వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## జిల్లా హ్యాండ్ బాల్ జట్టు కోచ్ గా ఉమా శంకర్



**పెబ్బేరు, జనవరి 17 (నిఘా న్యూస్):** ఈ నెల 18 నుండి 21 వరకు కరీంనగర్ జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ హ్యాండ్ బాల్ జట్టుకు ఉమా శంకర్ కోచ్ ఎంపికయ్యారని సంయుక్త మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ తకియుద్దీన్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్ తెలియజేశారు.

## కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటాను

### అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి





**బిక్కవోలు, జనవరి 17 (నిఘా న్యూస్):** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలు లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయంలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికలలో ఘన విజయం సాధించడంతో మహేంద్రవాడ గ్రామ టిడిపి నాయకులు పడాల రామారెడ్డి మొక్కుకున్న 1216 కొబ్బరికాయల మొక్కును చెల్లించుకున్నారు. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి దంపతులు బిక్కవోలులో శ్రీ సత్తెమ్మ జాతర మహోత్సవం సందర్భంగా పవిత్ర గోదావరి జలాలతో 108 బిందెలతో అమ్మవారి మూలవిరాట్ హరిద్ర జలాభిషేకం చేసి, శ్రీ సత్తెమ్మ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల అండదండలతోనే నేను ఘన విజయం సాధించానని ఇటువంటి కార్యకర్తలను పొందినందుకు నేను గర్వపడుతున్నానని పేర్కొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మాజీ మున్సిపల్ చైర్మన్ శుభాకాంక్షలు



**భువనగిరి, జనవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల శాసన మండలి సభ్యులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని శుక్రవారం హైదారాబాద్ లోని కార్యాలయంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కౌన్సిల్లర్ ఈరపాక నర్సిహ్మా,కాల్య నాగరాజు ఓబీసీ పట్టణ అధ్యక్షులు,కాల్య స్వాతి పట్టణ మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు,బింగి నరేష్ యువజన కాంగ్రేస్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియ చేసారు.



నల్లకుంట డివిజన్ లోని టిఆర్టి క్వార్టర్స్ లో రూ.16 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాట్మెంటన్ కోర్టును, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, జనవరి 17 (నిఘా న్యూస్):*

## స్పెషల్ డ్రైవ్ తో వైకుంఠధామం క్లీన్



**ఘట్ కేసర్, జనవరి 17 (నిఘా న్యూస్):** స్పెషల్ డ్రైవ్ లో నారపల్లి వైకుంట గ్రామం క్లీన్. పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి గ్రామ వైకుంఠధాన్ని శుక్రవారం మార్నింగ్ వాక్ లో చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి స్థానిక కౌన్సిలర్లతో కలిసి స్పెషల్ డ్రైవ్ లో వైకుంఠధామాన్ని క్లీన్ చేస్తున్న పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను అభివృద్ధి చేస్తున్నామని అందులో భాగంగానే నారపల్లి గ్రామంలో శుక్రవారం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి వైకుంఠదామని క్లీన్ చేయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బవతి నరసింహ, సుర్వి శ్రీనివాస్ గౌడ్, మోటుపల్లి శ్రీనివాస్, ఆకిటి బాల్ రెడ్డి, సూపర్వైజర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

### కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం



**పెబ్బేరు, జనవరి 17 (నిఘా న్యూస్):** పెబ్బేరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ గౌరవ అధ్యక్షులు సదుర్ల శంకర్ ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ కమిషనర్ కు కమ్యూనిటీ హాల్ కోసం స్థలం, హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయగలరని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవ సంఘం మండల అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ,గౌరవ అధ్యక్షులు సదుర్ల శంకర్, ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్ నారాయణదాసు చంద్రశేఖర్, సదుర్ల శాంతన్న, ఆరేపల్లి రాజేష్, దొడ్ల వరదరాజు, నారాయణదాసు ఆంజనేయులు, అజ్జకొల్లు కృష్ణ, నారాయణదాసు రవి, ఏముగడ్డ పరమేష్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంకట చతుర్థి సందర్భంగా గణపతి హెూమం



**అంబర్ పేట, జనవరి 17 (నిఘా న్యూస్):** సంకట చతుర్థిని పురస్కరించుకుని గోల్నాక వెజిటబుల్ మార్కెట్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం గణపతి హెూమాన్ని నిర్వహించారు. పురోహితులు బ్రహ్మ భాస్కర్ ఆచార్యులు, విష్ణు గోపాల్ కృష్ణ ఆచార్యులులా ఆధ్వర్యంలో హెూమ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హెూమంలో దాతలు భాను దాస్, పూలేటి ప్రవీణ్ కుమార్, మనోహర్ చారి, దశరథ్, రాజు, కిషోర్ గౌడ్, శేఖర్, తంగడపల్లి మల్లేష్, నాగరాజు, రంజిత్, సుమతానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు తరలిన వాసవి సభ్యులు



**కరీంనగర్, జనవరి 17 (నిఘా న్యూస్):** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ రాజ్ లో జరుగుతున్న కుంభమేళకు శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వాసవి వనిత జిల్లా ఉమెన్ సభ్యులు తరలివెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు. వీరిలో క్లబ్ ఎం పవర్ ఆఫీసర్ రాచమల్ల గాయత్రి సభ్యులు మాధవి, మమత తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల నుండి.. స్వాభిమాన్ వినతుల స్వీకరణ

- దివ్యాంగులలో సృజనాత్మకతను ప్రోత్సహించాలి
- సంక్షేమ పథకాల అందుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, జనవరి 17 (నిఘా న్యూస్):** దివ్యాంగులలో సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహించాలని, ఎందులోనూ తీసిపోరని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం స్వాభిమాన్ వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాల నుంచి వచ్చిన దివ్యాంగుల నుండి జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్,జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్,జిల్లా పరిషత్ సిఇఓ శ్రీధర్ రాజ్,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కవితతో కలసి వినతులు స్వీకరించారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముందుగా రిజిస్ట్రేషన్ కౌంటర్ పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఆరాతీసి పలు సూచనలు సలహాలు అందజేసిన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలి, దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా చేయూత నివ్వడం జరుగుతుందని అన్నారు.ప్రతీ నెల మూడవ శుక్రవారం దివ్యాంగులకు ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ వినతుల స్వీకరించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, దివ్యాంగులు ఎందులోనూ తీసిపోరన్నారు. దివ్యాంగుల పట్ల సానుభూతి,దయ చూపాల్సిన అవసరం లేదన్నారు. వారిలోని సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహం అందించడం ముఖ్యం అని కలెక్టరు స్పష్టం చేశారు.దివ్యాంగుల సంక్షేమ శాఖ శ్రీకాకుళం కార్యాలయ అధికారులు,సిబ్బంది దరఖాస్తు అందజేయడానికి వచ్చిన దివ్యాంగులను కూర్చోబెట్టి త్రాగడానికి మంచి నీళ్లు తేనీరు అందజేసారు. స్వాభిమాన్ కార్యక్రమంలో డిపిఓ కె.భారతీసౌజన్య, జిల్లా ఉపాధి కల్పనాధికారిణి సుధా, గృహ నిర్మాణం సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.నగేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్య కిరణ్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి సాయికుమార్, జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, బధిరులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శంగా రిక్కీ జీవన్ హలోనెన్

### పైలెట్ ట్రైనింగ్ కోసం కృష్ణుని పాలెం గ్రామం నుండి ఢిల్లీ చేరుకున్న రిక్కీ




**గోకవరం, జనవరి 17 (నిఘా న్యూస్):** పుత్రుడు పుట్టగానే వచ్చే సంతోషం కంటే ఆ పుత్రుడు ప్రయోజకుడైనప్పుడు వచ్చే సంతోషం అంతా ఇంతా కాదు. అది వర్ణించలేనిది. ఇటువంటి సంతోషకరమైన క్షణాలు టిడిపి నేత గోకవరం మండలం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు కుటుంబంలో వెల్లు వెరుస్తున్నాయి. గ్రామ పెద్దలు, ప్రజలు,స్నేహితులు అభినందనలతో కృష్ణుని పాలెం గ్రామంలో ఆనందాలు వెలువరిస్తున్నాయి. స్వతహాగా సేవా కుటుంబంలో పుట్టి పెరిగిన రిక్కీ జీవన్ తన తండ్రి కన్నబాబు ఆశయాలకు అనుగుణంగా ఎదిగిన వైనం యువతకు ఎంతో ఆదర్శంగా నిలిచింది. ఉభయగోదావరి జిల్లాలలోనే కాదు ఇటు వైజాగ్ నుండి విజయనగరం వరకు ఇటువంటి ఘనత సాధించింది ఒకరో ఇద్దరో ఉన్నారంటే అది ఆషామాషీ విషయం కాదు. పైలెట్ ను సినిమాలలో హీరోల రూపంలో మాత్రమే సామాన్యులు చూస్తుంటారు. చిన్న గ్రామం నుండి ఢిల్లీ వరకు ఎదిగి, నిన్నటి వరకు మన పక్కనే ఉన్న రిక్కీ జీవన్ హెూలోనెన్ ఒక్కసారిగా ఫ్లైట్ నడపడమంటే ఎంతో గర్వంగా ఉందంటున్న తోటి యువత. మద్రాస్ ఎస్సార్ఎమ్ యూనివర్సిటీలో ఏరో స్పేస్ ఇంజనీరింగ్ విద్య పూర్తి చేసినప్పటికీ,కరోనా కష్టకాలంలో తన తండ్రి చేసే సేవా కార్యక్రమాలలో స్వయంగా రిక్కీ జీవన్ హెూలోనెన్ పాల్గొని కూరగాయలు, కిరాణా, మందులు అందించిన వైనం మండలంలో ప్రజలు మరువలేనిది. రిక్కీ జీవన్ అందరితోటి ఎంతో గౌరవం మర్యాదలతో మసలుకోవడం తల్లిదండ్రుల నుండి నేర్చుకున్న సంస్కారమేనని గ్రామస్తులు నోట మాట. ఏరో స్పేస్ పూర్తి చేసిన రిక్కీజీవన్ కు ఇండిగో విమాన సంస్థలో పైలట్ గా అవకాశం రావడంతో ట్రైనింగ్ కోసం తన తల్లిదండ్రులతో ఢిల్లీ చేరుకుని ఇండిగో విమాన సంస్థలో జాయిన్ కావడం జరిగింది. ఇదే విషయంపై గ్రామస్తులతో పాటు, స్నేహితులు, కూటమి నాయకులు, పార్టీలకు అతీతంగా ఇతర నాయకులు, అధికారులు కన్నబాబుకు,రిక్కీ జీవన్ హలోనెన్ కు శుభాకాంక్షలు అందజేయడం జరిగింది.


# చేవెళ్ల రైతు దీక్షలో బాలాపూర్ నేతలు



**బాలాపూర్, జనవరి 17 (నిఘా న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి మీర్పేట్, బడంగ్ పేట్, ఆర్కే పురం నుండి బీఆర్ఎస్ నాయకులు భారీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు షరతులు లేకుండా రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా క్రింద ఎకరానికి 15 వేల రూపాయలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులను రుణమాఫీ పేరిట మోసం చేశారని, రూ.2 లక్షల రుణాలను మాఫీ చేసేందుకు డిసెంబర్ 9న సంతకం పెడుతా అన్నాడని కానీ పూర్తిగా రుణమాఫీ కాలేదని దుయ్యబట్టారు. నీకు నిజాయితీ ఉంటే, నీ సొంతూరు కొండారెడ్డిపల్లెకు, కొడంగల్ కు పోదాం. రైతులు రుణమాఫీ అయిందని చెప్తే రాజీనామా కాదు రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ గుర్తుచేశారన్నారు. రాష్ట్రంలో ఏ ఊరికైనా సరే.. డేట్, ప్లేస్, టైమ్ నీ ఇష్టం నువ్వు కాకపోతే నీ మంత్రులను ఎవరినైనా సరే పంపించాలన్నారు. వంద శాతం రుణమాఫీ అయిందని రైతులు ఒప్పుకుంటే మొత్తం బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేస్తామని సవాలువిసిరారు. చిత్తశుద్ధి ఉంటే రైతు రుణమాఫీ నిరూపించుకోవాలని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యువ నాయకులు రమణ్, రైతులు, బిఆర్ యస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడదూరంలో దాతరపల్లి పంచాయతీ





**తూప్రాన్, జనవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా చిన్న గ్రామాలుగా ఉన్న వాటిని నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగింది, ఇందులో భాగమే మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని దాతర్ పల్లి గ్రామం, నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసినారు. కానీ గ్రామంలో సరైన వసతులు లేక వెనుకబడి పోవడం గమనార్హం. ముఖ్యంగా నూతన గ్రామ పంచాయతీ భవనం లేకపోవడం, మహిళలకు సంబంధించిన మహిళా సమైక్య భవనం లేకపోవడం, ఇందుకు నిదర్శనం మహిళలు వారికి సంబంధించిన పలు సమస్యలను కూర్చొని మాట్లాడుకునేందుకు వసతులు లేక ప్రభుత్వం అందించే పథకాలను వారు అందుకోలేక పోవుచున్నారు. అంతేకాకుండా నూతన అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని పాడి పశువులకు వ్యాధులు ప్రభలితే సమీపంలో పశువుల దావాఖానా లేకపోవడం ఇబ్బందికరంగా ఉందని గ్రామ అభివృద్ధి దృష్ట్యా అధికారులు గ్రామ ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించకపోవడం ఒక లోటేనని కొలిచెలిమి లక్ష్మణ్ గ్రామంలోని సమస్యలపై మాట్లాడినారు. ఇక మీదట ప్రభుత్వ అధికారులు దాతర్ పల్లి గ్రామం పైన దృష్టిని సారించి పైన పేర్కొన్న వాటిని తక్షణమే ఏర్పాటు చేయాలని దాతర్ పల్లి గ్రామ అభివృద్ధికి అధికారులు మేము సైతం అంటూ సహకరించాలని లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

### శ్రీరామ్ నగర్ ఆరోగ్య కేంద్రం డా.ఆశ్రిత



**హైదరాబాద్, జనవరి 17 (నిఘా న్యూస్):** గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంటుందని డాక్టర్ ఆశ్రిత గర్భిణీ స్త్రీలకు సూచించారు. నగరంలోని శ్రీరామ్ నగర్ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆశ్రిత గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటి, శ్రీరాంనగర్ క్లస్టర్ ప్రజా ఆరోగ్య అధికారిణి డాక్టర్ విజయ నిర్మల ఆధ్వర్యంలో వివిధ అనారోగ్య సమస్యలతో ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. 42 మంది గర్భిణి స్త్రీలకు వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు. అవసరమైన వారికి, అవసరం మేరకు మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలు అందించడం జరిగిందని అన్నారు. అవసరమైన వారికి ఐరన్ సూక్రోజ్ ఇంజెక్షన్లు ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం విషయంలో అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని సూచించారు. భోజనంలో తాజా ఆకుకూరలు, తాజా కూరగాయలు ఉండే విధంగా కృషి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న ఒక పూట సంపూర్ణ భోజనాన్ని గర్భిణీ స్త్రీలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తగిన విశ్రాంతి సైతం తీసుకోవాలని గుర్తు చేశారు. అధిక బరువు ఎత్తరాదని సూచించారు. డాక్టర్లు సూచించిన ప్రకారం గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేసుకుని, వైద్య సేవలు పొందాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణీ స్త్రీలు ప్రసవాలు చేయించుకోవడం వలన తల్లికి నవజాత శిశువుకు సురక్షితమని, గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తారని స్పష్టం చేశారు.

## ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందుం, జనవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఇల్లందు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్య మహాసభ నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లందు ఆర్యవైశ్యులందరూ కలిసికట్టుగా ఉంటూ సమాజ సేవలు చేయడం సంతోషకరం అన్నారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులు విద్యా ,వ్యాపార రంగంలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, కండె రమేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, గోరంట్ల విజయ్, వాసవి క్లబ్ అధ్యక్షుడు రవి కిరణ్, మధుబాబు, గందె సురేష్, చందా భద్రం, సత్యందర్, నాగరాజు, గౌరిశెట్టి నాగేష్, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కీసరగుట్ట ఆలయ చైర్మన్ గా ప్రమాణస్వీకారం వేసిన తటాకం నారాయణ శర్మ ని శుక్రవారం సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ళ సతీష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం కీసరగుట్ట దేవాలయం ఈఓ ను రేగళ్ల సతీష్ రెడ్డి సన్మానించారు.

*-కీసర, జనవరి 17 (నిఘా న్యూస్):*

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలుడి శస్త్ర చికిత్సకు సాయం



**మేడ్చల్, జనవరి 17 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి శస్త్ర చికిత్స నిమిత్తం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆర్థిక సహాయాన్ని అందించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై ఈనెల 5న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉప్పల్ లో నివాసముండే బుల్లబ్బాయి, ఆయన భార్య, కూతురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కుమారుడు సిద్ధేశ్వర్ కు శస్త్ర చికిత్స చేయాల్సిన అవసరం వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న 6 వ వార్డ్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. మేడ్చల్ సిఐ సత్యనారాయణ సమక్షంలో మేడ్చల్ పట్టణ 6వ వార్డ్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కుటుంబాన్ని కోల్పోయి అనాథగా మిగిలిన బాలుడికి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు రావడం అభినందనీయమని, ఈ సందర్భంగా కౌన్సిలర్ మణికంఠ గౌడ్ ను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు ప్రారంభం



**అల్వాల్, జనవరి 17 (నిఘా న్యూస్):** జిల్లా అభివృద్ధి, సమన్వయం మానిటరింగ్ కమిటీ సమావేశం అందించిన సూచనల మేరకు జిహెచ్ఎంసి హాల్, వెంకటాపూర్ లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించే పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎదురవుతున్న సమస్యల దృష్ట్యా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం చర్యలు తీసుకుంది. అల్వాల్ లో నూతనంగా నిర్మించిన భవనంలో వైద్య సేవలను పునః ప్రారంభించి, అన్ని విధాల రోగులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి ప్రకటించారు. ఈ సౌకర్యంలో పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు సామాన్య ప్రజలకు అవసరమైన వైద్య సేవలను సౌకర్యవంతమైన విధానంలో అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నదని చెప్పారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఈ సదుపాయాలను ఉపయోగించు కోవాలని ప్రజలను అభ్యర్థించారు.

## నిఘా ఎఫెక్ట్.. గోల్నాక వద్ద సమాంతరంగా రోడ్డు ఏర్పాటు



**అంబర్ పేట, జనవరి 17 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా గోల్నాక వద్ద కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన రహదారిని లింకు రోడ్లకు సమాంతరంగా కాకుండా అడ్డదిడ్డంగా ఏర్పాటు చేయడంపై 'నిఘా' తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైన వార్త కథనానికి స్పందన లభించింది. "ఎమ్మెల్యే ఇంటి దారిలో అడ్డదిడ్డంగా రోడ్డు ఏర్పాటు. కిందపడుతూ ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు " అనే శీర్షికతో పత్రికలో శుక్రవారం వార్త కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన నేషనల్ హైవే అథారిటీ, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మరమ్మతులకై కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఉన్నతాధికారుల ఆదేశానుసారం శుక్రవారం కాంట్రాక్టర్ తాలూకు మనుషులు ప్రధాన రహదారి నుండి లింక్ రోడ్లకు వెళ్లే దారిని మట్టి పోసి సమాంతరంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిఘా దినపత్రికకు స్థానిక ప్రజలు, వ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు.

## పలు డివిజన్లలో సీసీ రోడ్లు ప్రారంభించిన మేయర్



**బాలాపూర్, జనవరి 17 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 15, 16వ డివిజన్లలోని సి పి ఎన్ ఆ, గ్రీన్ సిటీ కాలనీ, సీతా హెూమ్స్ కాలనీలలో డిప్యూటీ మేయర్ శేఖర్ తో కలిసి మేయర్ చిగురింత పారిజాత సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, టేకుల శశిధర్ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిన్నారంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**జిన్నారం, జనవరి 17 (నిఘా న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి పల్లె సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అందూరు, రాళ్లకత్వ, సొలక్పల్లి, ఊట్ల, వావిలాల, జంగంపేట, జిన్నారం, కొర్లకుంట, కొడకంచి, అలీ నగర్ తదితర గ్రామాలలో మూడు కోట్ల 90 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు వడ్డే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యాదగిరి



**వలిగొండ, జనవరి 17 (నిఘా న్యూస్):** వలిగొండ మండలంలోని వెలువర్తి గ్రామానికి చెందిన బూడిద యాదగిరి ఉద్యోగానికి వెళ్తూ భువనగిరి వలిగొండ మధ్యలో అనాజిపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. యాదగిరి రైల్వే ట్రాక్ మెన్ డ్యూటీ కి వెళ్తున్న క్రమంలో లారీ ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన యాదగిరిని ఈ ఎమ్ టి రాజేందర్ పైలెట్ లింగస్వామి 108 వాహనంలో లాలగూడా రైల్వే ప్రభుత్వఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

# లక్ష్మీ నర్సింహ ఆలయ నూతన కార్యవర్గం

- ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా జెల్ల ప్రభాకర్ యాదవ్
- ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి





**బెజ్జంకి, జనవరి 17 (నిఘా న్యూస్):** బెజ్జంకి కొండపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఆలయాన్ని ప్రత్యేక గుర్తింపు పొందే ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. నూతన ధర్మకర్తల మండలి, ఆలయ అభివృద్ధి కోసం విశేష కృషి చేసి, ఆదర్శంగా నిలవాలనీ ఆయన పిలుపునిచ్చారు. ధర్మకర్తల మండలి, ఆలయ అధికారులు, సిబ్బంది, దాతల సహకారంతో ఆలయానికి మరింత అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. ఆలయ విశిష్టతను, సంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ధర్మకర్తల మండలి ముందుండాలని చెప్పారు. ఈ సందర్భంగా నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. జెల్ల ప్రభాకర్ ఆలయ చైర్మన్గా ప్రమాణం చేయగా, ధర్మకర్తలుగా బర్ల రాజయ్య, బెజుగం విశ్వప్రసాద్, గుబిరె చంద్రయ్య, దోనె శ్యాం, ఐయలేని జయ, బోనగిరి ప్రభాకర్ (పొట్లపల్లి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ జయదేవ్ ఆర్య, డిపిఎం కరుణాకర్, ఏపీఎం నరసయ్య, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, ఈవో విశ్వనాథ్ శర్మ, ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ నాయకులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, శీలం నర్సయ్య, కె.బాబు, కోటి, పి.ఉమేష్, పి.పోచయ్య, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ జస్టిస్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

### హాజరైన ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి



**వరంగల్, జనవరి 17 (నిఘా న్యూస్):** ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సోషల్ జస్టిస్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా శుక్రవారం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం సామాజిక న్యాయమే అని దానికి అనుగుణంగానే తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగనన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజిక న్యాయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ సోషల్ జస్టిస్ ఫోరం అనేది సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేందుకు, సమానత్వం, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం వంటి విలువలను ప్రస్తుత చేసి, వివిధ సామాజిక వర్గాల మానసిక, ఆర్థిక, శారీరక సంక్షేమం కోసం పనిచేస్తున్న ఒక సమూహం. ఈ ఫోరంను అనేక సాంఘిక వర్గాలు, వృత్తి సంఘాలు, ఉద్యమాలు, ప్రజా వ్యక్తులు, మానవ హక్కుల కార్యకర్తలు ఇతర ఇనిస్టిట్యూషన్లు కలిపి పని చేస్తున్నాయని సోషల్ జస్టిస్ ఫోరమ్ ప్రజల మధ్య సమానత్వం, దారిద్ర్యం తొలగింపు, విద్య, ఆరోగ్యం, హక్కులు, సామాజిక పరిష్కారాలు అంగీకరించేందుకు దోహదపడుతుంది. ఇది ప్రభుత్వ విధానాలు, చట్టాలు, పథకాలు సామాజిక న్యాయంతో అనుగుణంగా ఉన్నాయో లేదో గమనించి వాటిని మార్పు చేసే ప్రయత్నం చేస్తుందనీ ఆయన పేర్కొన్నారు. విభిన్న సామాజిక వర్గాల మద్దతుతో పని చేసి, నిరుద్యోగం, అన్యాయాన్ని, పేదరికాన్ని, సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు ఫోరం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారుడు కొమ్మినేని భూపాలరావు జిల్లా అధ్యక్షుడు సంఘ వెంకట్రాజ్యం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్ కుమార్, జిల్లా సలహాదారుడు సుధాకర్, రాష్ట్ర నాయకులు న్యాయవాది నరేందర్, కృష్ణ తదితరు పాల్గొన్నారు.




తెలంగాణ రాష్ట్రంలో చాకలి/రజక/మడేల్ కుల నామాలను మాత్రమే ప్రభుత్వ గెజిట్ లో చేర్చాలి. తెలంగాణ రాష్ట్రంలో వన్నార్ పదంకు పర్యాయ పదంగా మడేల్ కుల నామాన్ని మాత్రమే చేర్చాలని ధోబి పదంను ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కుల నామంగా చేర్చ కూడదని బీసీ కమిషన్ ముందు వాదనలు వినిపించిన తెలంగాణ రాష్ట్ర రజక మహిళ సంఘం ఫౌండర్ చైర్మన్ అధ్యక్షురాలు మల్లేశ్వరపు రాజేశ్వరి.

*-సికింద్రాబాద్, జనవరి 17 (నిఘా న్యూస్):*

# అభివృద్ధి పనులను ఆమోదించిన కౌన్సిల్

- పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్, జనవరి 17 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శుక్రవారం పట్టణ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ అధ్యక్షతన నిర్వహించారు. పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఎజెండా అంశములపై చర్చించి అభివృద్ధి పనులకు వార్డుకి 50 లక్షలు కేటాయించారు. తట్టి అన్నారంలో ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టుటకు 10 కోట్లు, పెద్దఅంబర్ పేట్ నుండి పసుమాముల వరకు గతంలో మంజూరైన ట్రంక్ లైన్ నిర్మాణం రెండు కిలోమీటర్లు పొడిగించుటకు ఆరు కోట్లు మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైన నాలుగు గ్రామ పంచాయతీలకు 25 లక్షల చొప్పున కోటి రూపాయలు కేటాయించుటకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులతోపాటు విలీనమైన నాలుగు గ్రామపంచాయతీలకు నిధులు కేటాయించి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల సన్నాహాక సమావేశం



### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ

**కీసర, జనవరి 17 (నిఘా న్యూస్):** మహాజన నేత మంద కృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరుగు వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయడంలో భాగంగా ఈ నెల 27న సన్నాహక డప్పుల ప్రదర్శనకు మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం కీసర మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ హాజరై మాట్లాడుతూ 27 తారీకు జరగబోయే సన్నాహాక డప్పుల ప్రదర్శనకు మండలం లో ఉన్న గ్రామాల నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు తీసుకొని మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం ఘట్కేసర్ కేంద్రానికి రావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. కీసర మండల ఎమ్మార్పీఎస్ కమిటీ నియామకం, కీసర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బక్కని కుమార్ మాదిగ ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగ ఉపాధ్యక్షులు తుడుం శ్రీనివాస్ మాదిగ, కంచమీది సంతోష్ మాదిగ కార్యదర్శులుగా దాయర శ్రీనివాస్ మాదిగ, బంటు శ్రీనివాస్ మాదిగ, మంచాల సంజీవ మాదిగ, బొడ లింగయ్య మాదిగ అధికార ప్రతినిధులుగా గంగి ఆంజనేయులు మాదిగ, తాళ్ల కిరణ్ మాదిగ, రవి మాదిగ, శీలం మల్లేష్ మాదిగ, తుడుం శంకర్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా మొరుగు శ్రీకాంత్ మాదిగ, పొడుగొళ్ళ రవి మాదిగ, బండారి శేఖర్ మాదిగ, నత్తి భూపాల్ మాదిగ, కానుకుంట్ల శ్యామ్ మాదిగ, సందని ప్రవీణ్ కుమార్ మాదిగ, మొరుగు దశరథ మాదిగ, చినింగిని నర్సింహా మాదిగ, మలగల శ్రీనివాస్ మాదిగ, పుంద్రు శివరాజ్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కార్యక్రమం లో కీసర మండల మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బంగారిగాళ్ల శంకర్ మాదిగ, బుడిగే జగన్ మాదిగ, మంచాల రాజలింగం మాదిగ, తుడుం బాల్ రాజ్ మాదిగ, రామారం రమేష్ మాదిగ,మంకి రాజు మాదిగ, మల్లేష్ మాదిగ, స్వామి మాదిగలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



**నారాయణపేట, జనవరి 17 (నిఘా న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరిని సంక్షేమ పథకాలకు ఎంపిక చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్ శాలం తెలిపారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న సర్వేను శుక్రవారం అదనపు కలెక్టర్ బెన్ షాలం, కోస్గి మండలం సర్జకణపేట,మక్తల్ మండలం దాసరి దొడ్డి గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపాకలో సర్వే పురోగతిపై అధికారుల సమీక్ష




**అశ్వారావుపేట, జనవరి 17 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియను మండల ప్రత్యేక అధికారి ప్రదీప్ కుమార్, ఎంపీడీవో, ఎంపీవో సమీక్షించారు. సర్వే యొక్క పురోగతిని పరిశీలించి, పనులను క్రమబద్ధంగా నిర్వహించి సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. సర్వే ప్రాముఖ్యతను వివరించిన ప్రదీప్ కుమార్, ఇది గ్రామ అభివృద్ధికి కీలకమైనదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా సర్వేను సమర్థవంతంగా అమలు చేయాలంటూ సూచించారు. ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరించిన అధికారులు, తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. సర్వే ద్వారా సమగ్ర సమాచారాన్ని అందించడమే కాదు, అభివృద్ధి పనులకు గట్టి పునాది వేయాల్సిన అవసరం ఉంది అని ప్రదీప్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి

### మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





**మల్కాజిగిరి, జనవరి 17 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్న వెంకటాపురం అల్వాల్ డివిజన్ కు చెందిన 11మంది లబ్దిదారులకు, నాలుగు లక్షల తొంబై నాలుగు వేల అయిదు వందల రూపాయలు విలువ చేసే సిఎం ఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం కార్పొరేటర్ సబిత తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గమాట్లాడుతూ తన కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ కోసం ప్రత్యేక బృందం పనిచేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా సిఎంఆర్ఎఫ్ ,ఎల్ఓసి లను ఇప్పించే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అధికంగా లబ్ది పొందిన నియోజకవర్గాలలో మల్కాజిగిరి ప్రథమ స్థానంలో ఉన్నదని అన్నారు. అనిల్ కిషోర్ శరణగిరి, రహ్మత్ ఖాన్ సురేష్ రజక తదితరులు పాల్గొన్నారు.

# దేవుడిని దర్శించాలను కుంటే పార్కింగ్ ఫీజు చెల్లించాల్సిందే

### ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు



**అంబర్ పేట, జనవరి 17 (నిఘా న్యూస్):** అంబర్ పేట చే నెంబర్ లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయానికి వచ్చే భక్తులు తమ ద్విచక్ర వాహనాలను పార్కు చేసేందుకు స్థలం కరువై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి శనివారం, పండుగ సమయాల్లో ఈ దేవాలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటారు. ఈ దేవాలయం ప్రధాన రహదారిని ఆనుకొని ఉండడంతో భక్తులు తమ వాహనాలను రోడ్డుపై, వ్యాపార సంస్థల ముందు పార్కు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. రద్దీ సమయంలో రోడ్డుపై, వ్యాపార సంస్థల ముందు పార్క్ చేసే పరిస్థితి లేకపోవడంతో భక్తులు వాహనాలను దేవాలయాన్ని ఆనుకొని ఉన్న ప్రవేట్( ట్రస్ట్) స్థలంలో పార్క్ చేస్తున్నారు. దీంతో ఆ ప్రైవేట్ స్థలానికి చెందిన ట్రస్ట్ వారు ఒక్కో ద్విచక్ర వాహనానికి రూ. 10 చొప్పున తమ వద్ద ముక్కు పిండి వసూలు చేస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. పది నిమిషాలు దేవుడిని దర్శించుకుని వచ్చేసరికి వాచ్ మెన్ బండికి పది రూపాయలు తీసుకుంటున్నాడని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ పెయిడ్ పార్కింగ్ అనే బోర్డు కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయమై దేవాలయ కమిటీ వారి దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని భక్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా దేవాలయ కమిటీ పార్కింగ్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

# భక్తిశ్రద్ధలతో సంకటహర చతుర్థి హెూమం



**బాలాపూర్, జనవరి 17 (నిఘా న్యూస్):** శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా కర్మన్ఘాట్ చారిత్రాత్మక శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో కొలువై ఉన్న శ్రీ మహాగణపతి ఆలయంలో ఈఓ ఎన్.లావణ్య ఆదేశాల మేరకు సామూహిక సంకటహర చతుర్థి హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ హెూమంలో భక్తులు, అర్చకులు, వేదపండితులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ యూ బి ల నిర్మాణంతో ఎవరికి నష్టం జరగదు

### ప్రజల దీర్ఘకాల స్వప్నం నెరవేర నుంది: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, జనవరి 17 (నిఘా న్యూస్):** గౌతమ్ నగర్ ఆర్ యూ బి నిర్మాణంలో నిర్వాసితులకుఎలాంటి అన్యాయం జరగనివ్వకుండా చూస్తామని మల్కాజిగిరి శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం ఆయన గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడస్థానికులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఈ నిర్మాణం కారణంగా తమ ఇల్లు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. నిర్వాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఆర్యుబి నిర్మాణానికి స్థల సేకరణ జరుపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇన్నాళ్లు కష్టపడి నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేసేందుకు తాము రాలేదని ప్రజల ట్రాఫిక్ సమస్యను పరిష్కారం కోసమే ఆర్ యూ బి నిర్మాణమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ నిర్మాణం కోసం రైల్వే ఎలక్ట్రిసిటీ మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించిన అధికారులతో అనేక సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ రైల్వే ఇంజనీరింగ్ అధికారులు ఎలక్ట్రిసిటీ అధికారులు ప్రాజెక్టు అధికారులు జలమండలి మున్సిపల్ జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు కోసం స్పెషల్ డ్రైవ్

## మేడ్చల్ కలెక్టర్ తో కలిసి సమీక్షించిన ప్రత్యేక అధికారి శశాంక



**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 17 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పని చేయాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్టేట్ ఫ్లాగ్ షిప్ ప్రాజెక్టు కమిషనర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్ పేట తహాసిల్దారు కార్యాలయంలో సంక్షేమ పథకాల పై జిల్లా కలెక్టర్ గౌతంతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల వారిగా క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించి సర్వే నంబరు ప్రకారం వ్యవసాయయోగ్యమైనదా, కాదా అనే స్పష్టతను గుర్తించి నివేదికలను తయారు చేయాలని సూచించారు. ఫైనల్ గా తహాసీల్దారు సమగ్ర నివేదికను పరిశీలించాలని తెలిపారు. గుట్టలు, రాళు ,, లే అవుట్లు, కాలేజీలు, గోడౌన్లు, పౌల్ట్రీ, ఇటిక బట్టిలు వంటి వాటిన వ్యవసాయేతరంగా చూపించాలన్నారు. గ్రామస్థాయిలో గ్రామ సభలు, మున్సిపాలిటీల స్థాయిలో వార్డు సభలను పక్కాగా నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. గ్రామ సభల పట్ల ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈ యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు. కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి,శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరి, డిఆర్ డిఓ సాంబశివరావు, జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ, జిల్లా పౌరసరఫరా అధాకారి సుగుణబాయి, హౌజింగ్ పిడి రమణ మూర్తి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ సుగుణ బాయి తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రదర్శనకు మాదిగలు సిద్ధంగా ఉండాలి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్ మాదిగ



**ముస్తాబాద్, జనవరి 17 (నిఘా న్యూస్):** ఎంఎస్పి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కానపురం లక్ష్మణ్ మాదిగ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకుడు ఆవునూరి ప్రభాకర్ మాదిగ మాట్లాడారు. ఫిబ్రవరి 7న, హైదరాబాద్ మహానగరంలో, ఎస్సీ వర్గీకరణ అమలు కై వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహాప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల సీనియర్ నాయకులు, యువకులు, మేధావులు,ప్రతి ఒక్కరు సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున హైదరాబాద్ రావడానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. అనంతరం ముస్తాబాద్ మండల కమిటీ వేశారు. కన్వీనర్ గా చుంచు మల్లయ్య మాదిగ, కో కన్వీనర్లు గా గుండెల దేవరాములు మాదిగ చుంచు బాబు మాదిగ కొమ్మట వెంకటయ్య మాదిగ పెద్దిగారి శ్రీనివాస్ మాదిగ పల్లె కనుకయ్య మాదిగ మిట్టపెల్లి దుర్గయ్య మాదిగ మూడపెల్లి రాజు మాదిగ మాడూరి కిషన్ మాదిగ,కొమ్మెట రాజు మాదిగ, కొమ్మెట బాలపోచయ్య మాదిగ,కొల్లూరి శంకర్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. నిర్మాణ కమిటీలలో భాగంగా ఈ నెల 22న ముస్తాబాద్ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని లక్ష్మణ్ మాదిగ తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల సీనియర్, నాయకులు, యువకులు, విద్యార్థులు, మేధావులు, రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మండల నాయకులు కొల్లూరి అశోక్ మాదిగ సింగారపు రవి మాదిగ జిల్లల్ల దేవయ్య మాదిగ మచ్చ సంతోష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి, జనవరి 17 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు. సర్వే కోసం నియమించిన బృంద అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో తప్పులు లేకుండా భాద్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని కలెక్టర్ బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలి. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆమె సర్వే సిబ్బందికి సూచించారు. సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు. కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు, తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత తదితరులు ఉన్నారు.

# తిరుపతి నుంచి అయోధ్య వరకు శ్రీరామ రథయాత్ర

### నేడు సనాతన సాదు సన్మాన సమ్మేళనం

### ఆర్ హెచ్ వి ఎస్ చే డెహ్రాడూన్ లో ఆధ్యాత్మిక సదస్సు



**తిరుపతి, జనవరి 17 (నిఘా న్యూస్):** తిరుపతి నుంచి అయోధ్య వరకు అటుల్ రథయాత్ర ప్రారంభం కానున్న నేపథ్యంలో డెహ్రాడూన్ లో ఆధ్యాత్మిక సదస్సు నిర్వహించి హిందూ సనాతన సాధువులను ఘనంగా సన్మానించనున్నట్లు తొండల దిన్నెకు చెందిన శ్రీ రామానంద సరస్వతి మహారాజ్ తెలిపారు. శుక్రవారం డెహ్రాడూన్ లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మాన సభ సమావేశ పత్రాన్ని ఆర్ హెచ్ వి ఎస్ ప్రతినిధులు సంజయ్ గర్గ్, లోకేష్ సింగ్, పూజా సింగ్, సీమ సింగ్, గౌరవ్ జాన్, వినయ్ ప్రజాపత్ నితిన్ జైన్,హరీష్ బిజులవాన్, సిబ్బే శేషు వాన, సుకుమార్ రాజు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ భావజాలాలను, ఆధ్యాత్మికతను, సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత నేటి యువతీ యువకులపై ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు సాధు పుంగవులను ఘనంగా సన్మానించనున్నట్లు వారు పేర్కొన్నారు. మార్చి నెలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతి నుంచి అయోధ్య వరకు 45 రోజులపాటు శ్రీరామరథయాత్రనుభక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఊరువాడలలో శ్రీరామ నామ భజనలతో శ్రీరామ జెండాను ప్రతి ఇంటి పై ఎగురవేసేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాఖండకు చెందిన ప్రముఖులు వినోద్ చమౌళి, ఖజాందాస్, అనిల్ గుప్తా, పండిత్ సుభాష్ జోషి, విపిన్ జోషి లతోపాటు వైదేహి వల్లభ శరన్ మహారాజ్, రమేష్ చంద్ర ద్వివేది,నవీన్ చంద్ర శుక్ల, కల్కేజీ,బాపూజీ, రాములుజి, రవీంద్రపురి, క్రిష్ణగిరి,కృష్ణ కిషోర్, సుకుమార్ రాజు లు హాజరుకా నున్నట్లు గౌరవ్ జైన్, పూజ సింగ్ తెలిపారు.

# వరి నారుమళ్ళను పరిశీలించిన ఏవో కృష్ణయ్య



**బెల్లంకొండ, జనవరి 17 (నిఘా న్యూస్):** మండలంలోని నాగిరెడ్డి పాలెం గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంది, మిరప పంటలను,వరి నారు మడులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య వరి నాటు లో పాటించ వలసిన మెలకువలు, తెలిపారు. వరి నారు మడిలో చీడ ముఖ్య పంట పొలంలోకి రాకుండా నాటుటకు ముందు క్లోర్ పైరిఫాస్ 2.5 మి లీ లీటర్ నీటికి చొప్పున నారు పై పిచికారీ చేయాలని, 30 రోజులలోపు వయసుగల నారు నాటుట,పై పై నాటుట తద్వారా అధిక పిలకలు వచ్చుట,కుదురుకు 2-3 మొక్కలు చొప్పున చదరపు మీటర్లో 44 కుదుళ్ళు ఉండేలా మొక్కల సాంద్రత చూసుకోవాలని, నెలరోజులు దాటిన పైరు తలలు త్రుంచి నాటుట వలన మొవ్వ పురుగు ఆశించకుండా చూడవచ్చు,ప్రతి రెండు మీటర్లకు కాలి బాటలు ఏర్పాటు చేయుట తద్వారా గాలి వెలుతురు తగిలేలా చూసుకొనుట, మొత్తం బాస్వరం ఎరువు ఎస్ఎస్ పి100 నుండి150 కేజీ లు ఎకరాకు చొప్పున ఆఖరి దుక్కి లో వేయుట తద్వారా గత పంట అవశేషాలు కుళ్ళి పంటకు ఉపయోగ పడుట జరుగునని, నాటుకు ముందు 25 కేజీల యూరియా,25 కేజీల మ్యూరియేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవాలని తెలిపారు. రబి లేత కంది మొగ్గ పూతదశలో ఉన్నది చీడ పురుగులు ఆశించకుండా ఐదు శాతం వేపగింజల కాషాయం లేదా వేప నూనె పిచికారి చేయుట వలన తల్లి రెక్కల పురుగులు పైరుపై వాల కుండా, గుడ్డు దశల నిర్మూలన, లార్వ దశలు వృద్ధి చెందకుండా పంటను కాపాడుకోవచ్చు అని తెలిపారు. మారుక ఆకు చుట్టు పురుగు,శనగ పచ్చ పురుగు ఆశించినచో నివారణకు గాను స్పైనోశాడ్ 60 మి లీ ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించినారు. మిరపలో వేరుకుల్లుడు తెగులు ఆశించి అక్కడక్కడా మొక్కలు వడలి ఎండిపోవుచున్నవి నివారణకు గాను టి.విరిడి 2 కె జి లు90 కె జి ల పశువుల ఎరువు,10 కెజిల వేప పిండి తో కలిపి చెట్టు నీడలో 10 రోజులు సీలింద్రం వృద్ధి చేసి సాళ్ళలో తేమ ఉన్నపుడు ఎదబెట్టు కోవాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో డి. కృష్ణయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు అయ్యప్ప,పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పునరుద్ధరణకు 11,500 కోట్ల ప్యాకేజీ

**ప్రధానికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, జనవరి 17 (నిఘా న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11,500 కోట్ల ప్యాకేజీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హర్షం విశాఖపట్నం: వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,500 కోట్ల ప్యాకేజీని మంజూరు చేసినట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో, ఈ విజయం కేవలం ఒక ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదని, ఇది వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల విజయం, ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వం, పట్టుదల, నిబద్ధత యొక్క శక్తికి నిదర్శనమని అన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమార్ స్వామికి రామ్మోహన్ నాయుడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల అచంచలమైన స్ఫూర్తికి ఆయన ప్రశంసలు కూడా తెలిపారు. గత ఐదేళ్లలో వైజాగ్ స్టీల్ ప్లాంట్, సౌత్ కోస్ట్ రైల్వే జోన్ సమస్యలను పార్లమెంట్‌లో అవిశ్రాంతంగా లేవనెత్తినట్లు రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు కేవలం ఒక వారం వ్యవధిలో, సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు శంకుస్థాపన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ వంటి రెండు ప్రధాన విజయాలను సాధించామని ఆయన అన్నారు. ఈ విజయం ప్రతి తెలుగు వారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని రామ్మోహన్ నాయుడు అన్నారు. ఐకమత్యం, సకల్పం తో పోరాడిన ఈ విజయం ప్రతి తెలుగు వారికి సంక్రాంతి కానుకగా నిలుస్తుందని ఆయన తెలిపారు.

## కన్న కొడుకును కడతేర్చిన తండ్రి..?

- విచ్చలవిడిగా తాగి జులాయిగా తిరుగుతూ చంపుతానని బెదిరింపులు
- తీవ్ర మనస్థాపానికి గురైన తండ్రి కత్తితో పొడిచాడని ఆరోపణలు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**మనోహరాబాద్, జనవరి 17 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో విసుకు చెంది కొడుకును కడ తేర్చిన కన్న తండ్రి. కొడుకు రోజు తాగి తల్లిదండ్రులను వేధిస్తున్నాడు. రోజు జులాయిగా తిరిగి వచ్చి మద్యం త్రాగుతూ ఉండేవాడని తల్లిదండ్రులు మందలిస్తే మిమ్మల్ని చంపుతానని అనే వాడనీ ఆరోపణలు ఉన్నాయి. గురువారం సాయంత్రం నుండి రాత్రి వరకు తండ్రితో గొడవ పడ్డాడని విసుగు చెందిన తండ్రీ మాదాసు దుర్గయ్య తన కొడుకు మాదాసు శ్రీకాంత్ (29)ను గురువారం అర్ధరాత్రి నిద్ర పోతుండగా కత్తితో పొడవడంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తూప్రాన్ సీఐ రంగా కృష్ణతోపాటు మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ ఘటనా స్థలికి చేరుకొని శవ పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరుగుతుందని సిఐ రంగాకృష్ణ తెలిపారు.

## ఇన్ ఫార్మర్ నేపంతో వ్యక్తి హత్య



**చింతూరు, జనవరి17 (నిఘా న్యూస్):** ఛత్తీస్ గడ్ రాష్ట్రం లోపోలీస్ ఇన్ఫర్మర్ నెపంతో ఒక వ్యక్తి ని మావోయిస్టులు హతమార్చారు. వివరాలు లోకి వెళితే మిర్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల హల్లూరు గ్రామంలోసుక్కు హక్కు(48)అనే వ్యక్తిని భైరం గడ్ ఏరియాకమిటీ మావోయిస్టు లు గురువారం తోలుత కిడ్నాప్ చేసి శుక్రవారం గొంతు కోసి హత్య గావించారు. ఈ హత్య తో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

### శ్రీనిధి లోకి... మున్సిపల్ అధికారులకు

# నో ఎంట్రీ



పోచారం మున్సిపల్ పరిధిలోని శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల


**దిక్కున చోట చెప్పుకోండి ఇదే మా రూల్ అంటున్న శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీ**
**రీ అసెస్మెంట్ చేసేందుకు ప్రయత్నించి విఫలమైన పోచారం మున్సిపాలిటీ**
**రీ అసెస్మెంట్ చేసి పన్నులు వసూలు చేస్తాం అంటున్న మున్సిపల్ చైర్మన్**
**మున్సిపల్ సిబ్బందిని లోనికి రానివ్వక పోవడం తీవ్రమైన విషయం : మున్సిపల్ కమిషనర్**

**ఘట్‌కేసర్, జనవరి 17 (నిఘా న్యూస్):** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ గ్రామంలో ఉన్న శ్రీ నిధి ఇంజనీరింగ్ కళాశాల విస్తీర్ణం చాలా పెద్దది, అందులో నిర్మాణం చేసిన బిల్డింగులు చాలా ఉన్నాయి, వాటి పన్ను విలువ కోట్లలో ఉంటుంది. దాని కట్టరు, ఎందుకంటే బడా నాయకుల హస్తాలు ఉన్నాయి, ఆ హస్తాలు ఉన్నంతకాలం ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతూనే ఉంటుంది. నాటి నుంచి నేటి వరకు శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కట్టాల్సిన పద్ధతిలో పన్ను కట్టలేదు. అప్పట్లో గ్రామ పంచాయతీ, ఇప్పట్లో మున్సిపాలిటీ. ఈ రెండింటి పాలనలో ఆ కళాశాల యాజమాన్యం ఏ ఒక్క అధికారిని తన కళాశాలలోకి అనుమతించలేదని విమర్శలు వారి పైన చాలా ఉన్నాయి. వారు చెప్పిందే చేస్తారు. కళాశాలను పూర్తిస్థాయిగా పరిశీలించి రీ అసెస్మెంట్ చేయాలనీ, ఎన్నిసార్లు కళాశాల యాజమాన్యానికి చెప్పిన, వారు చెవిన పెట్టకుండా, అసెస్మెంట్ చేయడానికి వచ్చిన అధికారులను అడ్డుకొని తిరిగి పంపిస్తున్నారు.

ఇది ఎక్కడి న్యాయము అని అడుగుతే నీకు దిక్కున చోట చెప్పుకో పో మేము ఇంతే మేము రానీయం, అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. ఒక 100గజాల స్థలంలో పేదవాడు ఇల్లు నిర్మాణం చేసుకుంటే ఆ ఇంటికి మున్సిపాలిటీ పద్ధతి ప్రకారంగా ఎంత పన్ను వేస్తున్నారో మీకు తెలిసిందే. ఆ పేదవాడు కట్టలేని పరిస్థితుల్లో ఉంటే, ముక్కు పిండి కేసులు పెడతామని బెదిరించి పన్ను వసూలు చేస్తున్నారు. మరి బడా నాయకులు, బడా కళాశాలల యాజమాన్యాలకు అండగా నిలిచి వారు చెల్లించే పనులు రాయితీలు కల్పించి కట్టించడంలో అంతర్యమేమిటని మేధావులు ప్రశ్నిస్తున్నారు.

ప్రభుత్వ అధికారును బెదిరించి, భయపెట్టి కళాశాల వైపు చూడకుండా చేస్తున్నారు. ఈ కళాశాలలో ప్రభుత్వాలలో ఉన్న బడా నాయకులు భాగస్వాములుగా ఉండడంతో పన్ను కట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు తెలుస్తుంది. చాలాసార్లు మున్సిపాలిటీ అధికారులు రీ అసెస్మెంట్ చేయడానికి ప్రయత్నించిన వారిని కనీసం గేటు లోపలికి కూడా అనుమతించలేదు. మేము మున్సిపాలిటీ నుంచి వచ్చామని చెప్పినా మీరు ఎవరైనా సరే మా కళాశాలలో అడుగుపెట్టడానికి వీలులేదని వివిధ రకాల సాకులు చెపుతూ వారిని తిరిగి పంపిస్తున్నారు. ఈ రకమైనటువంటి ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల నుంచి, ఒక్కొక్క సీటుకు లక్షల రూపాయలు తీసుకుంటూ కోట్లు గడిస్తున్న మున్సిపాలిటీ వారికి పన్ను మాత్రం చెల్లించడం లేదని మున్సిపల్ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వారు చెల్లిస్తున్నది 28 లక్షల 28 వేల 206 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని బిల్ కలెక్టర్ తెలిపారు.

### ప్రభుత్వనికి గండి కొడితే ఊరుకునేది లేదు



త్వరలో శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోబోతున్నామని పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే వారు ఎంతటి వారైనా సరే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రీ అసెస్మెంట్ చేయడానికి వెళ్లిన తమ సిబ్బందిని కళాశాలలోనికి అనుమతించకపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారు 100 గజాలకు ఇంటి పన్ను కడుతుంటే కోట్లలో వ్యాపారం చేస్తున్న వీరెందుకు కట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు.

**- బోయ కొండల్ రెడ్డి**
**పోచారం మున్సిపల్ చైర్మన్**

### నయా పైసా వదలం




శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల లో పూర్తిస్థాయిలో రీ అసెస్మెంట్ చేయించి 100 శాతం పన్ను కట్టిస్తామని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పేదోడికి ఒక న్యాయం, ఉన్నోడికి ఒక న్యాయమా అందరికీ సమానత్వమే, పన్ను విషయంలో ఎలాంటి లోపాయికారి ఒప్పందాలు లేవని ఆయన తెలిపారు. త్వరలో పూర్తిస్థాయిలో పన్ను కట్టే విధంగా చర్యలు చేపడతామని చైర్మన్ తెలిపారు. లేదంటే ఎక్కడి వరకన్నా వెళ్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి కళాశాల పన్ను విషయమై చర్చించి పన్ను కట్టిస్తామని చైర్మన్ కొండల్ రెడ్డి వివరించారు. పన్ను కట్టే విషయంలో ఎవరైనా అడ్డుపడితే, ఎంతటి వారైనా సరే వదిలేది లేదని హెచ్చరించారు. సిబ్బందికి సరైన జీతాలు ఇవ్వలేక ఇబ్బందులు పడుతున్నామని చైర్మన్ తెలిపారు. ట్యాక్స్ రూపంలో వసూలు అయ్యే మీ ఆదాయాన్ని పెంపొందించుకుంటే తప్ప సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి అని చైర్మన్ వివరించారు.

**- కె.వీరారెడ్డి, పోచారం మున్సిపల్ కమిషనర్**

## పాత్రికేయుడు సలీం ఆత్మహత్య నిజమా అబద్ధమా..!

- ఈ ఎపిసోడ్ వెనుక ఎవరి హస్తమైనా వుందా
- ఆత్మహత్య జరిగితే శవం ఎక్కడ?
- పలు అనుమానాలతో అయోమయంలో బంధువులు





**పెదపూడి, జనవరి 17 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి గ్రామానికి చెందిన పాత్రికేయుడు సలీం జనవరి 9వ తేదీన సామర్లకోటలో రాజమండ్రి కాకినాడ కెనాల్‌లో దూకి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడంటూ వచ్చిన వార్తా కథనాలపై ప్రజలకు పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి సలీం గురించి తెలిసిన ఎవరూ కూడా ఈ ఆత్మహత్య నిజమేనని నమ్మకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. నిజంగా సలీం ఆత్మహత్యకు పాల్పడి ఉంటే ఇన్ని రోజులైనా శవం దొరక్కపోవడం ఏమిటని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నప్పుడు పక్కన ఒక మహిళ ఉందని, ఆమెకు సలీంకు ఉన్న సంబంధమేమిటి అనే ప్రశ్న కూడా స్థానికుల్లో తలెత్తుతోంది. నిజంగా ఆత్మహత్యాయత్నం జరిగిందా లేక ఏమైనా డ్రామా జరిగిందా అనే విషయంలో ఇక్కడ ప్రజలు అనేక సందేహాలను వెలిబుచ్చుతున్నారు. సలీం తన వ్యక్తిగత జీవితంలో ఎందరో జీవితాలను నాశనం చేశాడని ఆ ఖర్మే తగిలిందని కొందరు అంటుంటే, అప్పుల బాధ నుండి తప్పించుకోవడానికి డ్రామా ఆడుతున్నాడని కొందరు, ఈ ఆత్మహత్యాయత్నం అనే ఎపిసోడ్‌లో సలీంకు సన్నిహితంగా ఉండే బిక్కవోలుకు చెందిన ఒక పాత్రికేయుని హస్తం కూడా ఉండవచ్చనే అనుమానాలను కొందరు లేవనెత్తుతున్నారు. లేకపోతే సామర్లకోట వరకు వెళ్లి ఆత్మహత్య చేసుకోవడమేమిటని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. సాంకేతికతను ఉపయోగించి నేడు ఎన్నో కేసులు ఛేదిస్తున్న పోలీసులు, ఈ ఆత్మహత్యా కేసులో తూతూ మంత్రంగా కాకుండా లోతుగా దర్యాప్తు చేస్తే నిజా నిజాలు బయటపడి అనుమానాలకు తెర దించొచ్చని స్థానికులు భావిస్తున్నారు.

## మల్కాపురం గ్రామానికి చేరుకున్న కృష్ణమ్మ జలాలు

**కృష్ణా జలాలకు పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**పెబ్బేరు, జనవరి 17 (నిఘా న్యూస్):** ఖిల్లా ఘణపురం మండలం మల్కాపురం గ్రామానికి చేరుకున్న కృష్ణమ్మ జలాలకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పూజలు చేశారు. సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారమని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు నాయకులకు అధికారులకు విన్నవించుకున్న గ్రామానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కృష్ణ నీటిని గ్రామానికి మళ్ళించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో నీరొచ్చిన పొలాలపై పడి రైతు పొలాలకు అందేది కాదని నేడు డి 8 కాలువ నుంచి నేరుగా గ్రామానికి నీరందడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్, ప్రకాష్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైల్లో ముద్దాయిలకు న్యాయ అవగాహనపై సదస్సు


- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా
- హాజరైన జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు



**శ్రీకాకుళం, జనవరి 17 (నిఘా న్యూస్):** జైల్లో ముద్దాయిలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. గార మండలం అంపోలులో ఉన్న జిల్లా కారాగారంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె వి మహేశ్వర్ రెడ్డితో కలసి ప్రతి త్రై మాసికానికి ఒకసారి, జైళ్లలో కుల ఆధారిత వివక్ష, లేదా ఇలాంటి వివక్ష విధానాలు కొనసాగుతున్నాయో లేదో అంచనా వేయడానికి, ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి సంయుక్త నివేదికను సమర్పించడంపై శుక్రవారం జైల్లో ముద్దాయిలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా జైలు పరిసరాలు పరిశీలించారు. ముద్దాయిలతో జైల్లో త్రాగునీరు, వైద్యం తదితర అంశాలపై మాట్లాడి సంబంధిత అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ అవగాహనా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఆర్ సన్యాసినాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.టీ.వి.బాల మురళీ క్రిష్ణ, ఆర్అండ్బి ఎస్ఈ జాన్ సుధాకర్, జిల్లా విద్యాశాఖధికారి తిరుమల చైతన్య, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, వై విశ్వ మోహన్, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, కె సుధా, డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్, కె.త్రినాధ స్వామి, డిస్టిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్, జె ఉమా మహేశ్వర రావు, జిల్లా కారాగారం అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి

- రాజనీతిజ్ఞుడికి ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానం
- మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, జనవరి 17 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలో రాజా గోపురం వద్ద శ్రీకృష్ణదేవరాయ జయంతిని వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్ప మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజా నీతిజ్ఞుడైన శ్రీకృష్ణ దేవరాయలు దేశ చరిత్రలోనే అత్యున్నత పాలనతో అటు ఆధ్యాత్మిక చింతన ఇటు జీవన వైవిధ్యాన్ని అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అంజూరు తారక శ్రీనివాసులు కొనియాడారు. శ్రీకృష్ణదేవరాయల 554వ జయంతిని పురస్కరించుకుని శ్రీకాళహస్తిలోని రాజగోపురం వద్ద ఉన్న శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహం వద్ద జయంతి వేడుకలను చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక బలిజ సంఘం నాయకులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకృష్ణ దేవరాయలు 554ఏళ్ల తరువాత కూడా ఆయనను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని, ఆయన పరిపాలన దక్షిత ప్రజల జీవనం కోసం విస్తృతంగా చెరువులు నిర్మించడం, ఆధ్యాత్మిక చింతనకు గుళ్ళు ఏర్పాటు చేయడం రాజ నీతిజ్ఞతో అత్యున్నత పరిపాలన చేసిన శ్రీకృష్ణ దేవరాయలు ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. నేటి యువత శ్రీకృష్ణదేవరాయల స్ఫూర్తితో సమాజ హితం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు ఉప్పు కృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, అంజూరు వెంకటేష్ బాబు, కంట ఉదయ్ కుమార్, ఉత్తరాజీ శ్రవణ్ కుమార్, మైనంపాటి మస్తాన్, సుర సురేష్, వల్లం గోపి, పత్తి మణి, సెనీరుకుపం శేఖర్, మున్నా రాయల్, ఈశ్వరయ్య, కొటె నరేష్, అంజూరు కృష్ణ, గంగాధరం, సుబ్బారావు, గోపి, జొన్న గడ్డల రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సదస్సు

- కడప ఉక్కు, బెంగళూరు రైల్వే లైన్ కు నిధులు కేటాయించాలి
- జిల్లా అభివృద్ధిని అమరావతికి తరలించడం నిలిపివేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప, జనవరి 17 (నిఘా న్యూస్):** సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆదివారం కడప స్థానిక రామకృష్ణ నగర్ లోని, సిపిఎం జిల్లా నూతన కార్యాలయంలో కడప సమగ్రాభివృద్ధి-ప్రజా ప్రణాళిక అనే అంశంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని, ప్రధాన వక్తలుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్.బాబురావు,రాయలసీమ గ్రాడ్యుయేట్స్ మాజీ ఎమ్మెల్సీ డా.ఎం గేయానంద్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని ప్రజల అనుకూల మేధావులు, విద్యార్థి, యువజన,కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు కార్యకర్తలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కడప జిల్లాలోని బ్రహ్మ సాగర్ వెలుగొండ సర్వరాయ సాగర్ రిజర్వాయర్లు పూర్తి అయ్యి దశాబ్దాలు గడుస్తున్నా వాటి కింద పంట కాలవలు, పిల్ల కాలవలు పూర్తి కాకపోవడం వల్ల చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదని, వెంటనే పదివేల కోట్లు విడుదల చేసి పనులు పూర్తి చేయాలన్నారు. కే.సీ.కెనాల్ స్థిరీకరణకు గుండ్రేవుల జర్వాయర్ పూర్తి చేయాలని, రాజోలి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ముగ్గురు ముఖ్యమంత్రి నాలుగు దఫాలు శంకుస్థాపన చేసి శిలాఫలకాల పరిశ్రమగా మార్చారని, వెంటనే నిధులు కేటాయించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి కడప బెంగుళూరు రైల్వే లైన్ వెంటనే పూర్తి చేయాలన్నారు. అరకొరలుగా ఉన్న జిల్లా అభివృద్ధి ఆంధ్ర గ్రామీణ బ్యాంకును కొప్పర్తి ఇండస్ట్రియల్ క్యారిడార్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ట్రిబుల్ ఐటీ ప్రిన్సిపల్ సెంటర్ ను అమరావతికి తరలించుకు పోవడం వెంటనే ఆపాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజా ఉద్యమం తప్పదన్నారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు బి.దస్తగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుకు... రూ.11,440కోట్లు కేటాయించిన కేంద్రం



**విశాఖపట్నం, జనవరి 17 (నిఘా న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్ కు రివైనల్ ప్యాకేజీ కింద కేంద్రం 11,440 కోట్లు కేటాయించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ప్యాకేజీకి కేంద్రం క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ప్రకటనలో కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్యాకేజీ కి కేటాయించిన ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ధన్యవాదాలు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com